www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

## 134 వారాలుగా అన్నదాన కార్యక్రమం
## హోప్ ఫౌండేషన్ సేవలకు ప్రశంసలు



3

హైదరాబాద్ | సంపుటి : 02 | సంచిక : 31 | ఆదివారం | 01 - 06 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

### అంతరాష్ట్ర క్రికెట్ బెట్టింగ్
# ముఠా అరెస్ట్

**ఈ ముఠా సభ్యుల నుంచి రూ.91 లక్షల నగదు, 7 సెల్‌ఫోన్లు స్వాధీనం**



తొలిఅడుగు, కర్నూలు: జిల్లాలోని ఆదోనీలో క్రికెట్ బెట్టింగ్ ముఠా యథేచ్ఛగా బెట్టింగ్‌లకు పాల్పడుతున్నారు. ఇంటర్నెట్, మొబైల్ యాప్‌లు అందుబాటులోకి రావడంతో క్రికెట్ బెట్టింగ్ ముఠాలు తమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు. ప్రధానంగా యువతకు క్రికెట్‌పై ఉన్న ఇష్టాన్ని ఆసరాగా చేసుకుని కేటుగాళ్లు ముగ్గులోకి దింపుతున్నారు. పలు బెట్టింగ్ యాప్‌ల ద్వారా యువతను ఇందులోకి లాగుతున్నారు. అధిక లాభాలు వస్తాయని ఆశ చూపించి యువతను బెట్టింగ్ పెట్టేలా చేస్తున్నారు. డబ్బులు వస్తాయనే ఆశతో వందలు, లక్షల్లో యువత అప్పుచేసి మరీ బెట్టింగ్ పెడుతున్నారు. బెట్టింగ్‌లో యువత ఆర్థికంగా నష్టపోయేలా చేస్తున్నారు. బెట్టింగ్‌లో డబ్బులు కోల్పోవడంతో యువత ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. బెట్టింగ్ ముఠాపై పోలీసులకు ఫిర్యాదులు అందండతో దీనిపై దృష్టి సారించారు. ఇవాళ(శనివారం) పలువురిని ఆదోనీ పోలీసులు అరెస్ట్ చేసి విచారణ జరుపుతున్నారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదోనీలో బెట్టింగ్‌కు పాల్పడుతున్నట్లు సమాచారం అందడంతో తనిఖీలు చేశారు. ఈ సోదాల్లో బెట్టింగ్‌కు పాల్పడుతున్న అంతరాష్ట్ర క్రికెట్ బెట్టింగ్ ముఠాను అరెస్ట్ చేశారు. ఏడుగురు నిందితులను అరెస్ట్ చేసి కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సమక్షంలో మీడియా ముందు పోలీసులు ప్రవేశపెట్టారు. వీరిని అదుపులోకి 2లో..

## గోశాలల అభివృద్ధికి ప్రత్యేక కమిటీ



**– అత్యాధునిక గోశాలల ఏర్పాటుకు సీఎం రేవంత్ ఆదేశం**
**– నిర్వహణలో ధార్మిక సంస్థల భాగస్వామ్యంపై పరిశీలన**

తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అత్యాధునిక సదుపాయాలతో కూడిన గోశాలలను ఏర్పా టు చేసేందుకు పటిష్టమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గోవుల సంరక్షణ, నిర్వహణ మెరుగుపరిచే దిశగా ఈ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో గోశాలల అభివృద్ధి, నిర్వహణ, సంరక్షణకు సంబంధించిన అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రో ల్ సెంటర్‌లో వివిధ 2లో..



### జాతీయ వీరత్వానికి
## చిహ్నంగా సింధూరం

తొలిఅడుగు, డెస్క్ : భోపాల్: సింధూరం సంప్రదాయకంగా వివాహ బంధానికి చిహ్నమైనప్పటికీ, ఇప్పుడు అది నారీ శక్తి జాతీయ వీరత్వానికి చిహ్నంగా మారిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌ను ఉదహరిస్తూ ఇది భారతీయ మహిళల ధైర్యం, శక్తి, సంకల్పాన్ని ప్రతిబింబిస్తోందని ఆయన చెప్పారు. మధ్యప్రదేశ్ భోపాల్‌లో 2లో..

### విద్యార్థుల వీసాలపై
## డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్య



**విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది ఉండదని అధ్యక్షుడు ట్రంప్ హామీ**

తొలిఅడుగు, ఇంటర్నెట్ డెస్క్: చైనా విద్యార్థుల వీసాల విషయంలో అమెరికా నుంచి భిన్నమైన సంకేతాలు వెలువడుతున్నాయి. చైనా విద్యార్థుల వీసాలపై దృష్టి సారిస్తామని అమెరికా విదేశాంగశాఖ మంత్రి మార్కో రూబియో ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, ఈ అంశంపై 2లో..

### మిస్ వరల్డ్ 2025 విజేతగా
# థాయిలాండ్ బ్యూటీ

- హైదరాబాద్ హైటెక్స్ లో కనుల విందుగా మిస్ వరల్డ్ ఫైనల్స్
- ఫైనల్స్ ఈవెంట్ కు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, చిరంజీవి దంపతులు హాజరు



తొలిఅడుగు, హైదరాబాద్ : మిస్ వరల్డ్ 2025 విజేతగా థాయిలాండ్ సుందరి నిలిచారు. మిస్ థాయిలాండ్ ఓపల్ సుచాత చువాంశ్రీ ప్రపంచ సుందరి కిరీటం దక్కించుకున్నారు. జడ్జి జూలియా మొర్లి విజేత పేరుని ప్రకటించారు. 2024 మిస్ వరల్డ్ విజేత క్రిస్టినా పిస్కోవా.. 72వ మిస్ వరల్డ్ విన్నర్ థాయిలాండ్ యువతికి కిరీటంతో సత్కరించారు. ప్రపంచ సుందరిని ఎంపిక చేసే మిస్ వరల్డ్ ఫైనల్స్ కాంటెస్ట్ హైదరాబాద్ హైటెక్స్ లో కనుల విందుగా సాగింది. మిస్ వరల్డ్ పోటీలకు 108 దేశాల నుంచి అందాల భామలు పోటీపడ్డారు. ఇండియా నుంచి నందిని గుప్తా పోటీపడ్డారు. ఈ ఏడాది మిస్ వరల్డ్ పోటీలకు జడ్జీలుగా జూలియా మోర్లీ, సోనూ సూద్, రానా దగ్గుబాటి, మహేశ్ బాబు సతీమణి నమ్రత శిరోద్కర్, జయేశ్ రంజన్, మానుషి చిల్లర్, సుధారెడ్డి ఉన్నారు. సుమారు 20 రోజుల పాటు జరిగిన వివిధ కార్యక్రమాల్లో ముద్దుగుమ్మలు పాల్గొని తమ ప్రతిభను చాటడంతో పాటు తెలంగాణలో పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాలను 2లో..

### ద్వేషపూరిత ప్రసంగం.. ఎమ్మెల్యేకు
## రెండేళ్ల జైలు శిక్ష



తొలిఅడుగు, డెస్క్ : ద్వేషపూరిత ప్రసంగం కేసులో ఎమ్మెల్యే అబ్బాస్ అన్సారీ దోషిగా తేల్చింది మౌ జిల్లా సెషన్స్ కోర్టు. అతనికి 2 సంవత్సరాల జైలు శిక్ష విధించింది కోర్టు. మాఫియా లీడర్ 2లో..

### శ్రీశైలం ప్రాజెక్టుకు
## భారీగా వస్తున్న నీరు



తొలిఅడుగు, హైదరాబాద్ : శ్రీశైలం ప్రాజెక్టుకు రోజురోజుకు కృష్ణా పరివాహక ప్రాంతం నుంచి వరద నీరు భారీగా వచ్చి చేరుతోంది. ఎగువన ఉన్న సుంకేసుల నుంచి 4,345 క్యూసెక్కులు, జూరాల ప్రాజెక్టు గేట్లు మూసివేయగా, విద్యుత్ ఉత్పాదనతో 26,817 స్యూసెక్కుల నీరు విడు దల చేస్తున్నారు. మొత్తంగా 31,162 క్యూసెక్కుల నీరు శ్రీశైలం డ్యాం వైపునకు వస్తుండగా, 36,740 క్యూసె క్కుల వరద నీరు

## మంత్రి సీతక్క విశాల దృక్పథం

**– మండలానికి ప్రత్యర్థి పార్టీ నాయకుడి పేరు**



తొలిఅడుగు, హైదరాబాద్ : మంత్రి సీతక్క మరోసారి తన గొప్పమనసును చాటుకున్నారు. ఓ మండలానికి ప్రత్యర్థి పార్టీ బీఆర్ఎస్ నాయకుడి పేరు పెట్టించారు. మల్లంపల్లి మండలం పేరును జేడీ మల్లంపల్లిగా మార్పించారు. ములుగు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కుసుమ జగదీష్ సేవలను గుర్తించి.. జగదీష్ పేరుతో మండలాన్ని ఏర్పాటు చేస్తామని సీతక్క గతంలో 2లో..

### ఆపరేషన్ సిందూర్‌పై కామెంట్లు
## లా స్టూడెంట్ అరెస్ట్



తొలిఅడుగు, ఇంటర్నెట్ డెస్క్: పహల్గామ్ ఉగ్రదాడిలో పసుపు, కుంకుమలు కోల్పోయిన వారికి న్యాయం చేయటం కోసం భారత ఆర్మీ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిన సంగతి తెలిసిందే. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని 9 ఉగ్రవాద 2లో..

# జాతీయ వీరత్వానికి చిహ్నంగా సింధూరం

శనివారం నిర్వహించిన మహిళా శక్తీకరణ మహా సమ్మేళనంలో ప్రధానమంత్రి పాల్గొన్నారు. దేవి అహల్యాబాయి హోల్కర్ 300వ జన్మదినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు.

– పేదలకు సాయం..

దేవుని ఆరాధన, ప్రజల సేవకు దేవి అహల్యాబాయి ఎలాంటి భేదం చూపలేదని ప్రధాని మోదీ అన్నారు. ఆమె పేదల జీవితాల్లో పురోగతి కోసం అవిశ్రాంతంగా కృషి చేశారని చెప్పారు. కాశీలో సేవ చేసే అవకాశం నాకు లభించడం సంతోషకరమన్నారు. అక్కడే అహల్యాబాయి అభివృద్ధి పనులకు మొదట పునాది వేశారని మోదీ గుర్తు చేసుకున్నారు. ఆమె మహిళలను చేనేత రంగంలో శక్తివంతం చేశారని, నీటి సంరక్షణతో రైతులు ఎక్కువ ఆదాయం పొందేలా సహాయపడ్డారని వెల్లడించారు. స్త్రీలకు కూడా ఆస్తి హక్కులు ఉండాలని, భర్తలు అకాల మరణం చెందినా తిరిగి వివాహం చేసుకోవచ్చని అహల్యా ఆ కాలంలో చెప్పారని మోదీ అన్నారు.

– అనేక కుటుంబాలకు

అహల్యాబాయి గిరిజన సమూహాల కోసం కూడా కృషి చేశారని, వారికి వ్యవసాయ భూములు కేటాయించి అభివృద్ధికి తోడ్పడ్డారని ప్రధాని అన్నారు. జూనాగఢ్ నుంచి కుటుంబాలను మహేశ్వర్‌కు తీసుకొచ్చి, మహేశ్వరీ చీరల తయారీలో నైపుణ్యం నేర్పించారన్నారు. ఇది ఇప్పటికీ అనేక కుటుంబాలకు ఆదాయ వనరుగా ఉందని మోదీ తెలిపారు. అహల్యాబాయి అభివృద్ధి, పురోగతికి చిహ్నమని.. ప్రజలు ఇచ్చిందే మనకు సొంతమని ఆమె చెప్పారని మోదీ ప్రస్తావించారు.

# విద్యార్థుల వీసాలపై డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్య

మొదటి పేజీ తరువాయి

అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందన భిన్నంగా ఉంది. చైనా నుంచి వచ్చిన విద్యార్థులకు భరోసా కల్పిస్తూ ఆయన మీడియాతో మాట్లాడారు. అంతా బాగానే ఉంటారు. అంతా బాగానే జరుగుతుంది. వారికి ఎలాంటి ఇబ్బందులు ఉండవు" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. అమెరికాలో విదేశీ విద్యార్థుల విషయంలో ప్రభుత్వం కఠినమైన విధానాలను అమలు చేస్తున్న నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. కొంతకాలం క్రితం, అమెరికాలో చదువుతున్న చైనా విద్యార్థుల్లో కొందరి వీసాలను రద్దు చేయనున్నట్లు విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియో ప్రకటించారు. వారిలో చైనా కమ్యూనిస్టు పార్టీతో సంబంధాలున్నవారు కూడా ఉన్నారని ఆయన సామాజిక మాధ్యమం వేదికగా పేర్కొన్నారు. అమెరికా ప్రభుత్వ నిర్ణయంతో చైనా విద్యార్థుల్లో ఆందోళనలు వ్యక్తమయ్యాయి. మరోవైపు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికా రాయబార కార్యాలయాల్లో కొత్తగా వీసా కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థుల ఇంటర్వ్యూల షెడ్యూలింగ్‌ను కూడా తాత్కాలికంగా నిలిపివేశారు. వీసా దరఖాస్తుదారులకు అనుమతి ఇవ్వాలా వద్దా అనేది అంచనా వేయడానికి, వారి ఆన్‌లైన్ కార్యకలాపాలను అధికారులు అన్ని మార్గాలను ఉపయోగించి నిశితంగా తనిఖీ చేయనున్నారు. ఈ పరిణామాలపై చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి మావోనింగ్ స్పందించారు. అంతర్జాతీయ విద్యార్థులతో పాటు చైనా విద్యార్థుల చట్టబద్ధమైన హక్కులు, వారి ప్రయోజనాలను కాపాడాలని అమెరికాను కోరుతున్నట్లు తెలిపారు. ఇరు దేశాల మధ్య విద్యా సంబంధిత విషయాల్లో ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని సూచించారు.

# ద్వేషపూరిత ప్రసంగం.. ఎమ్మెల్యేకు రెండేళ్ల జైలు శిక్ష

ముఖ్తార్ అన్సారీ కుమారుడు, మౌ సదర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అబ్బాస్ అన్సారీ రెచ్చగొట్టే వ్యాఖ్యలతో ద్వేషపూరిత ప్రసంగం కేసులో మౌ జిల్లా సెషన్స్ కోర్టులో తీర్పు వెలువడనుంది. కోర్టు తీర్పుతో అబ్బాస్ అన్సారీ ఇప్పుడు శాసనసభ సభ్యత్వాన్ని కూడా కోల్పోతారని స్పష్టమవుతోంది. న్యాయమూర్తి డాక్టర్ కె.పి. సింగ్, చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్, ఎంపీ ఎమ్మెల్యే కోట్ శిక్షను ప్రకటించారు. 2022 సంవత్సరంలో, ఎన్నికల సమయంలో ద్వేషపూరిత ప్రసంగం చేసిన కేసులో అబ్బాస్ అన్సారీ, ఉమర్ అన్సారీలపై కొత్వాలిలో కేసు నమోదైంది. అబ్బాస్, ఉమర్ గట్టి భద్రత మధ్య కోర్టులో హాజరయ్యారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, కోర్టు ప్రాంగణం చుట్టూ భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేశారు. ఈ కేసులో ఇరు పక్షాల వాదనలు విన్న తర్వాత,డాక్టర్ కె.పి. సింగ్ తీర్పు వెలువరించారు.


ఎమ్మెల్యే అబ్బాస్ అన్సారీపై 2022 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కేసు నమోదైంది. ఎన్నికల సమయంలో, మౌలోని పహద్‌పురా ప్రాంతంలో ఒక బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సమయంలో అబ్బాస్ అన్సారీ వివాదాస్పద ప్రకటన చేశాడని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఖాతాలు పరిష్కరించాలని అధికారులను బెదిరించాడని, దీనిని ద్వేషపూరిత ప్రసంగంగా పరిగణించారని ఆరోపించారు. ఈ ప్రసంగానికి సంబంధించి సబ్-ఇన్‌స్పెక్టర్ గంగారామ్ బింద్ మౌ కొత్వాలిలో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. దాదాపు 3 సంవత్సరాలు కొనసాగిన విచారణ తర్వాత ఈ కేసులో తీర్పు ఇవాల వచ్చింది. మాఫియా డాన్ ముఖ్తార్ అన్సారీ కుమారుడు అబ్బాస్ అన్సారీ 2 నెలల క్రితమే జైలు నుంచి బెయిల్‌పై విడుదలయ్యాడు. సుప్రీంకోర్టు నుండి గ్యాంగ్‌స్టర్ చట్టం కింద మధ్యంతర బెయిల్ పొందిన తర్వాత అతను బయటకు వచ్చాడు. అబ్బాస్ అన్సారీపై నేర కార్యకలాపాలు, అక్రమ ఆర్థిక లావాదేవీలకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈడీ అతనిపై దర్యాప్తు చేసి మనీలాండరింగ్, గ్యాంగ్‌స్టర్ చట్టం కింద కేసు నమోదు చేసింది.

# ఆపరేషన్ సిందూర్‌పై కామెంట్లు.. లా స్టూడెంట్ అరెస్ట్

మొదటి పేజీ తరువాయి

స్థావరాలను భారత ఆర్మీ ధ్వంసం చేసింది. ఈ దాడుల్లో 100 మందికి పైగా ఉగ్రవాదులు చనిపోయారు. భారత ఆర్మీ చేపట్టిన ' ఆపరేషన్ సిందూర్'పై దేశ ప్రజలు ప్రశంసల వర్షం కురిపించారు. అయితే, కొంతమంది మాత్రం అనవసరంగా నోరు పారేసుకున్నారు. ఆపరేషన్ సిందూర్ గురించి తప్పుగా మాట్లాడారు.

పుణెకు చెందిన శర్మిష్ట పనోలి అనే లా స్టూడెంట్ కూడా ఆపరేషన్ సిందూర్ గురించి తప్పుగా మాట్లాడింది. ఈ మేరకు తన సోషల్ మీడియా ఖాతాలో కొన్ని రోజుల క్రితం ఓ పోస్టు పెట్టింది. ఓ మతాన్ని టార్గెట్ చేస్తూ కామెంట్లు చేసింది. ఆ వీడియో కాస్తా వైరల్‌గా మారింది. దీంతో తీవ్ర దుమారం చెలరేగింది. నెటిజన్లు ఆమెపై ఫైర్ అయ్యారు. తాను తప్పు చేశానని గుర్తించిన శర్మిష్ట వీడియోను వెంటనే డిలీట్ చేసింది. తన ఎక్స్ ఖాతాలో ఓ క్షమాపణ పోస్టు పెట్టింది. ' నాకు ఎవర్నీ బాధ పెట్టాలన్న ఉద్దేశ్యం లేదు. ఆ వ్యాఖ్యలు కేవలం నా వ్యక్తిగతం మాత్రమే. నా వ్యాఖ్యలు ఇబ్బంది పెట్టి ఉంటే క్షమించండి' అని పేర్కొంది. అయితే, అప్పటికే పరిస్థితి చెయ్యిదాటి పోయింది. ఆపరేషన్ సిందూర్‌పై ఆమె చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలపై కోల్‌కతాలోని ఓ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. శుక్రవారం కోల్‌కతా పోలీసులు శర్మిష్టను గురుగ్రాములో అరెస్ట్ చేశారు. ఈ రోజు(శనివారం) ఆమెను అలీపోర్ కోర్టులో హాజరుపరిచారు. శర్మిష్ట అరెస్ట్‌పై పోలీసులు మాట్లాడుతూ.. ' శర్మిష్టకు, ఆమె



కుటుంబానికి చాలా సార్లు నోటీసులు పంపాము. ఎవరూ పట్టించుకోలేదు. తప్పించుకుని తిరుగుతూ ఉన్నారు. ఈ నేపథ్యంలోనే కోర్టు అరెస్ట్ వారెంట్ ఇచ్చింది. శుక్రవారం గురుగ్రాములో ఆమెను అరెస్ట్ చేశాము' అని తెలిపారు.

# గోశాలల అభివృద్ధికి ప్రత్యేక కమిటీ

మొదటి పేజీ తరువాయి

ఉన్నతాధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, గోశాలల ఏర్పాటుకు సంబంధించి ఒక ప్రత్యేక కమిటీని నియమించాలని ఆయన సూచించారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎంకేపల్లి గ్రామంలో నిర్మించ తలపెట్టిన గోశాలకు సంబంధించిన డిజైన్లను రాబోయే నాలుగైదు రోజుల్లోగా ఖరారు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ ప్రతిపాదిత కమిటీ, గోశాలల ఏర్పాటుకు సంబంధించిన అన్ని అంశాలపై లోతైన అధ్యయనం చేసి, నిర్దేశిత గడువులోగా సమగ్రమైన, పూర్తిస్థాయి ప్రణాళికను ప్రభుత్వానికి సమర్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. తొలి విడతలో భాగంగా, పశుసంవర్ధక, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, వాటి అనుబంధ కళాశాలలు, అలాగే దేవాలయాలకు చెందిన అందుబాటులో ఉన్న భూముల్లో ఈ ఆధునిక గోశాలలను ఏర్పాటు చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. నిర్మించబోయే గోశాలలు కేవలం గోవులను ఇరుకు ప్రదేశాల్లో బంధించినట్లుగా ఉండరాదని, అవి స్వేచ్ఛగా తిరిగేందుకు వీలుగా, అన్ని రకాల అత్యాధునిక సదుపాయాలతో తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఇందుకోసం, ప్రతి గోశాలను కనీసం 50 ఎకరాల విశాలమైన స్థలంలో ఏర్పాటు చేసేలా అనువైన భూములను గుర్తించాలని ఆయన ఆదేశించారు. అంతేకాకుండా, ఈ గోశాలల సమర్థవంతమైన నిర్వహణ కోసం ధార్మిక సంస్థలు, సేవా సంఘాలను భాగస్వాములను చేసే అవకాశాలను కూడా పరిశీలించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

## అంతరాష్ట్ర క్రికెట్ బెట్టింగ్ ముఠా అరెస్ట్

తీసుకున్న పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఈ విచారణలో పలు కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ ముఠా సభ్యుల నుంచి రూ.91 లక్షల నగదు, 7




సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడారు. బెట్టింగ్ వల్ల నిర్వాహకులకు మాత్రమే లాభం ఉంటుందని సామాన్యులు మోసపోతున్నారని చెప్పారు. క్రికెట్ బెట్టింగ్ యాప్‌లపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. క్రికెట్ బుకీలు డబ్బు ఆశ చూపి యువతను క్రికెట్ బెట్టింగ్‌కు ప్రోత్సహించినా.. బెట్టింగ్‌కి పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హెచ్చరించారు.

## మంత్రి సీతక్క విశాల దృక్పథం

మొదటి పేజీ తరువాయి



ప్రకటించారు. కుసుమ జగదీష్ బీఆర్ఎస్ పార్టీకి చెందినవారైనా.. సీతక్క తాను ఇచ్చిన మాటను మర్చిపోలేదు. సీతక్క అభ్యర్థనను మేరకు ప్రభుత్వం మల్లంపల్లి మండలాన్ని ఏర్పాటు చేసింది. ఇప్పుడు మల్లంపల్లి మండలం పేరును జేడీ మల్లంపల్లిగా మార్చింది. ఈ మేరకు ప్రభుత్వం జీవోను సైతం విడుదల చేసింది. విశాల దృక్పథంతో మంత్రి సీతక్క.. జగదీష్ పేరుతో మండలాన్ని ఏర్పాటు చేయడంతో జనం సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఆమెపై ప్రశంసల జల్లులు కురిపిస్తున్నారు.

# శ్రీశైలం ప్రాజెక్టుకు భారీగా వస్తున్న నీరు

మొదటి పేజీ తరువాయి

శ్రీశైలం ప్రాజెక్టులోకి చేరుతున్నది. ఎంజీకేఎల్ఐ కాల్వ ద్వారా 416 క్యూసెక్కుల నీటిని మళ్లిస్తున్నారు. దీంతో శనివారం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులకు గాను, 828.20 అడుగుల కు చేరింది. 215.807 టీఎంసీల సామర్థ్యానికి గాను 47.7648 టీఎంసీల నీటి నిల్వలు నమోదు అవుతున్న ట్లు డ్యాం గేజింగ్ అధికారులు పేర్కొంటున్నారు. ఎడ మ గట్టు విద్యుత్ కేంద్రంలో 1,095 క్యూసెక్కుల నీటితో 0.484 మిలియన్ యూనిట్లు, కుడి గట్టు కేంద్రంలో 638 క్యూసెక్కులు నీటిని వినియో గించి 0.291 మిలియన్ యూ నిట్ల విద్యుత్‌ను ఉత్పాదన చే స్తున్నారు. శ్రీశైలం డ్యాం నిల్వ నీటి నుంచి 2,310 స్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లో కొనసాగుతున్న దని శనివారం డ్యాం అధికారులు తెలిపారు.

– కొన సాగుతున్న జల విద్యుత్ ఉత్పత్తి

ఎగువ నుంచి వరద కొనసాగుతున్న కారణంగా ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ఎగువ దిగువ జల వి ద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తిని కొనసాగి స్తున్నట్లు జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఎస్ఈ శ్రీధర్ తెలిపారు. శనివారం సాయంత్రం నాటికి ఎగు వ జూరాలలో నాలుగు యూనిట్ల ద్వారా 2.338 మిలి యన్ యూనిట్ల ఉత్పత్తి కొనసాగించినట్లు తెలిపారు. అలాగే దిగువ జూరాల జల విద్యుత్ ఉత ్పత్తి కేంద్రం లో మూడు యూనిట్లు ప్రారంభించి 2.284 మిలియన్ యూనిట్ల ఉత్పత్తి రాబట్టినట్లు తెలిపారు. ఈ ఏడాది గత ఏడాది కంటే ముందుగానే వరద వచ్చిన కారణ ంగా ముందుగానే ఉత్పత్తిని ప్రారంభించినట్లు తెలిపారు.

# మిస్ వరల్డ్ 2025 విజేతగా థాయిలాండ్ బ్యూటీ

మొదటి పేజీ తరువాయి

సందర్శించారు. తెలంగాణ జరూర్ ఆనా నినాదాన్ని ప్రపంచవ్యాప్తం చేశారు.

ప్రముఖ నటుడు, గొప్ప మానవతావాది సోనూసూద్ కు మిస్ వరల్డ్ హ్యూమానిటేరియన్ అవార్డ్ దక్కింది. నటుడు రానా దగ్గుబాటి చేతుల మీదుగా సోనూ సూద్ ఆ పురస్కారం అందుకున్నారు. మిస్ వరల్డ్ 2025 ఫైనల్స్ కు అతిరథ మహారథులు తరలివచ్చారు. రాజకీయ, సినీ ప్రముఖులు ఈవెంట్ లో తళుక్కుమన్నారు. ఫైనల్స్ ఈవెంట్ కు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, చిరంజీవి దంపతులు హాజరయ్యారు. హీరో విజయ్ దేవరకొండ, నిర్మాత దిల్ రాజు దంపతులు సందడి చేశారు.

మిస్ వరల్డ్‌గా ఎంపికైన సుచాత 8.5 కోట్ల రూపాయల ప్రైజ్ మనీ అందుకుంటారు. సుచాత.. థాయిలాండ్‌లోని ఫుకెట్‌లో జన్మించారు. 16 ఏళ్ల వయస్సులోనే క్యాన్సర్ ముప్పు నుంచి బయటపడిన ఆమె.. థాయిలాండ్‌లో రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తున్నారు. క్యాన్సర్ బాధితులకు అండగా ఉండేందుకు నిధుల సేకరించడంతోపాటు, కొన్ని సంస్థలతో కలిసి పని చేస్తున్నారు. కాగా, మిస్ వరల్డ్ 2025 పోటీల నుంచి మిస్ ఇండియా నందిని గుప్తా నిష్క్రమించారు. మిస్ ఇండియా నందిని గుప్తా టాప్ 8లో చోటు దక్కించుకోలేకపోయారు. ఆసియా అండ్ ఓషియానియా ఖండం నుంచి టాప్ 8కి ఫిలిప్పీన్స్, థాయిలాండ్ అందగత్తెలు ఎంపికయ్యారు.

## బొల్లారం మున్సిపల్ పరిధిలో శాంతి కమిటీ సమావేశం




తొలిఅడుగు బొల్లారం : బక్రీద్ పండుగను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని సీఐ ఎం. రవీందర్ రెడ్డి అన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా బొల్లారం మున్సిపల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం సాయంత్రం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ ఎం.రవీందర్ రెడ్డి పలు సూచనలు చేసారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పండగ నిర్వహించుకోవాలన్నారు. బక్రీద్ పండుగను శాంతియుతంగా నిబంధనలకు అనుగుణంగా జరుపుకోవాలని, పండుగను జరుపుకునేటప్పుడు ప్రభుత్వ నిబంధనలను పాటించాలని సూచించారు. అక్రమ కార్యకలాపాలను చేయరాదని సూచించారు. బక్రీద్ పండుగ సందర్భంగా పూర్తి బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం బొల్లారం మాజీ కౌన్సిలర్ వి. చంద్రారెడ్డి మాట్లాడుతూ ... పండగలను సామరస్యంగా జరుపుకోవాలన్నారు. మత సామరస్యం లేకుండా అందరు కలిసి మెలిసి చేసుకోవాలని కోరారు. అలాగే హిందూ ముస్లిం భాయ్ భాయ్ అని అన్నారు. ఒకరికొకరు మద్దతు తెలుపుకుంటూ పండుగను జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు దశరథ, కృష్ణ రెడ్డి, పోలీస్ సిబ్బంది,బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామల ప్రజలు, కుల మతాలకు సంబంధం లేకుండా అన్ని మతాల ప్రజలు పాల్గొన్నారు.

## 134 వారాలుగా అన్నదాన కార్యక్రమం
## హెూప్ ఫౌండేషన్ సేవలకు ప్రాశంసలు



తొలిఅడుగు, చందానగర్ : సేవాదృక్పథంతో నిరంతరంగా 134 వారాలపాటు అన్నదానాన్ని నిర్వహిస్తున్న హెూప్ ఫౌండేషన్ సేవలు ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీయుడబ్ల్యూజె) రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సలీం పాషా ప్రశంసించారు. శేరిలింగంపల్లిలో గురువారం జరిగిన 134వ వారపు అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని స్వయంగా అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "నిస్వార్థంగా, నిరంతరంగా ప్రజలకు సేవ చేయడం అనేది ఎంతో గొప్ప విషయం. హెూప్ ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలు ఇతర సంస్థలకు ప్రేరణగా నిలుస్తాయి," అని అన్నారు. కార్యక్రమంలో టీయుడబ్ల్యూజె శేరిలింగంపల్లి అధ్యక్షుడు, హెూప్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ కొండ విజయ్ సలీం పాషాకు శాలువాతో సత్కారం చేశారు. ప్రతి వారం ఈ కార్యక్రమాన్ని ఆచరణలోకి తీసుకెళ్తున్న హెూప్ ఫౌండేషన్ నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ప్రజల మేలు కోసం ఆర్గనైజేషన్ నిరంతరం కృషి చేస్తుండటం సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు.

## వర్షసూచన



తొలిఅడుగు: రాష్ట్రవ్యాప్తంగా రుతుపవనాలు విస్తరించడంతో రాగల రెండు రోజులు ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన మోస్తరు నుంచి భారీ, మరికొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వానలు కురిసే అవకాశాలున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు.దీనిని దృష్టిలోపెట్టుకుని నగరానికి ఎల్లో అలర్ట్ హెచ్చరికలు జారీ చేశారు. శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు నగరంలో గరిష్ఠం 35.2, కనిష్ఠం 24.6 డిగ్రీలు, గాలిలో తేమ 41 శాతంగా నమోదైనట్లు అధికారులు తెలిపారు.


## తల్లి పుట్టిన రోజే తనయుడి హత్య..

**- స్నేహితులతో కలిసి మద్యం తాగుతుండగా దారుణం**



మాదాపూర్,తొలిఅడుగు: : తల్లి పుట్టిన రోజును పురస్కరించుకుని ఓ యువకుడు స్నేహితులతో కలిసి మద్యం తాగుతున్నాడు.. అదే సమయంలో మరో వ్యక్తి స్నేహితులతో వచ్చి మందు, డబ్బులు కావాలని అడుగగా.. ఇవ్వనని చెప్పాడు. ఆవేశంతో వారు కత్తులతో ఆ యువకుడిని పొడవగా మృతి చెందాడు. ఈ సంఘటన శుక్రవారం అర్ధరాత్రి మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. కృష్ణమోహన్ తెలిపిన కథనం ప్రకారం%ా% మణికొండకు చెందిన జయంత్ గౌడ్ .. శుక్రవారం తన తల్లి లక్ష్మి పుట్టిన రోజు కావడంతో కేక్ కోసం రాత్రి 10 గంటల సమయంలో స్నేహితులతో కలిసి కొండాపూర్‌కు వచ్చి కేకును తీసుకొని వేడుకలు జరుపుకున్నారు. అనంతరం ఏడుగురు స్నేహితులతో కలిసి అతను హైటెక్ సిటీలోని యశోద హాస్పిటల్ వెనకవైపు ఉన్న నిర్మానుశ్య ప్రాంతంలో మద్యం తాగుతున్నారు. రాత్రి 1:30 గంటల సమయంలో గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు వచ్చి కత్తులతో బెదిరించి మద్యం బాటిల్, డబ్బులు అడిగారు. దీనికి జయంత్ గౌడ్ నిరాకరించగా వారిమధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. కోపానికి గురైన దుండగులు జయంత్ గౌడ్‌ను కత్తులతో పొడిచి పరారయ్యారు. రాత్రి 1:30 గంటకు డయల్ 100 నుంచి సమాచారం అందుకున్న పోలీసులు తీవ్ర గాయాలతో ఉన్న జయంత్ గౌడ్‌ను యశోద హాస్పిటల్ కి తీసుకురాగా పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా.. జయంత్‌గౌడ్‌పై ఇది వరకే బాచుపల్లి పోలీస్‌స్టేషన్‌లో హత్య కేసు నమోదై ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

# అన్ని అత్యవసర సేవలకు 112



తొలిఅడుగు : శాంతి భద్రతల సమస్య లేదా ఏదైన ఆపత్కాల పరిస్థితులు ఎదురైనప్పుడు డయల్ 100 నంబర్‌కు కాల్ చేయాలి.. అగ్ని ప్రమాదం జరిగితే 101కు కాల్ చేయాలి.. వైద్య సేవలు, అంబులెన్స్ కోసం 108కు, పిల్లల భద్రత కోసం 1098కు, ఏవైన ప్రకృతి విపత్కర లేదా ఇతర విపత్కర పరిస్థితులు ఎదురైతే డిజాస్టర్ మేనేజ్‌మెంట్ నంబర్ 1077కు ఫోన్ చేయాల్సి ఉంటుంది. ఇలా ఒకో రకమైన సమస్యకు ఒక్కో విభాగానికి ఫోన్ చేయాలంటే కొన్ని సార్లు సంబంధిత విభాగాల నంబర్లు తెలియకపోతే ఇబ్బందులు తప్పవు. అంతే కాకుండా సంబంధిత శాఖ కోసం వాకబు చేసి, సమాచారం ఇచ్చే వరకు అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి నష్టం కలిగే అవకాశం లేకపోలేదు. ఇవన్నింటినీ నివారించి, సకాలంలో సత్వర పరిష్కారం చూపేందుకు భారత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన డయల్ 112 నంబర్‌ను గత సంవత్సరం డిసెంబర్ 5న తెలంగాణ ప్రభుత్వం అడాప్ట్ చేసుకుంది. ఈ ఒక్క నంబర్‌కు కాల్ చేస్తే చాలు ఏ రకమైన సేవలనైనా పొందవచ్చని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెల్ డైరెక్టర్ బీవీ కమలాసన్‌రెడ్డి తెలిపారు. 112 నంబర్‌కు కాల్ చేస్తే ఫైర్, పోలీస్, మెడికల్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, చైల్ సేఫ్టీ, ఉమెన్ సేఫ్టీ తదితర అన్ని రకాల అత్యవసర పరిస్థితులకు పరిష్కారం లభిస్తుందని వివరించారు. ఈ క్రమంలోనే గడిచిన 5నెలల కాలంలో బాధితులు 112 నంబర్‌కు కాల్ చేయడం ద్వారా 31ఆత్మహత్యా యత్నాలను సకాలంలో స్పందించి ఆపగలిగామని, అదృశ్యమైన 5మంది పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని, మూడు బాల్య వివాహాలను అరికట్టినట్లు ఆయన వివరించారు. అంతే కాకుండా ఇద్దరు పిల్లల కిడ్నాప్ కేసులను సైతం ఛేదించడం జరిగిందని, ఒకటి అత్యాచార యత్నం, ఒకటి బలవంతపు వివాహం, హత్యాయత్నాన్ని భగ్నం చేసిట్లు జీటీఐసీసీ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి వెల్లడించారు.

**అమెరికా తరహాలో 112 దేశవ్యాప్తంగా పనిచేస్తుంది..**

డయల్ 112 నంబర్ అనేది దేశవ్యాప్తంగా పనిచేస్తుంది. అమెరికాలో డయల్ 911 నంబర్ తరహాలోనే మన దేశంలో కూడా ఈ 112ను అందుబాటులోకి తీసుకువచ్చారు. దేశంలో ఎక్కడ నుంచి అయినా, ఎలాంటి ఆపద వచ్చినా 112కు సమాచారం అందించవచ్చు. దీంతో సంబంధిత శాఖలు తక్షణమే స్పందించి అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తాయి. ఇక భవిష్యత్తులో డయల్ 100 నంబర్ ఉండదు. ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనా 112కు డయల్ చేస్తే చాలు సంబంధిత అధికారులు, సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని అవసరమైన చర్యలు తీసుకుంటారు. ఇది ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ముఖ్యంగా అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు చాలా సార్లు ఎవరికి సమాచారం అందించాలో తెలియదు. అలాంటప్పుడు కేవలం 112కు ఫోన్ చేసి విషయం చెబితే చాలు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి అవసరమైన సహాయ, సహకారాలు అందించడం జరుగుతుంది.

## బీసీ రిజర్వేషన్లను అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించాలి

**– బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రాల సురేష్ ముదిరాజ్**

తొలిఅడుగు, జనగామ, మే 31 : స్థానిక సంస్థల ఎన్నికలు జరపటానికి ప్రభుత్వం ముందుకు వెళ్తుంది అని తెలుస్తుంది, 42% బీసీ రిజ్వేషన్ల పెంచే విషయం లో ప్రభుత్వం ఎలాంటి క్లారిటీ ఇవ్వటం లేదు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ కులాల కు 42 % రిజర్వేషన్ విధంగా ఉంటేనే ఎన్నికలు జరపాలని,వెంటనే 42% రిజర్వేషన్లు పెంచుతూ జీవో జారీ చేయాలని, ఇప్పటికే చాలా జాప్యం అయిందని, వాస్తవంగా రాష్ట్ర ప్రభుత్వం నికి రిజర్వేషన్ అమలు చేయొచ్చని రాజ్యాంగ సవరణ 73- 74 వ సవరణ చేసినపుడు రాజ్యాంగ లోని ఆర్టికల్ 243- డి ప్రకారం స్థానిక సంస్థల లో బీసీ రిజర్వేష్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగ బద్ధమైన అధికారం ఉంది, తపించుకోవటని కేంద్రం పై నెట్టి చేతులు దులుపుకోవడం సరియైనది కాదు అని వెంటనే 42% అమలు చేసి ఎన్నికలకు వెళ్ళాలని పిలుపునివ్వడం జరిగింది.



## అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబానికి బియ్యం,నిత్యావసర వస్తువులు పంపిణి

తొలిఅడుగు, మణుగూరు, మే 31 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని విఠల్ రావు నగర్ కు చెందిన మాలోత్ కృష్ణ గత కొంతకాలంగా కోలుకోలేని తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడు ఆయనకు భార్య పద్మ, ఇద్దరు పిల్లలు అక్షయ,ఆకాష్ విషయం తెలుసుకున్న సామాజిక కార్యకర్త, మణుగూరు ఏరియా ఐ ఎఫ్ టి యు అధ్యక్షులు అంగోత్ మంగీలాల్ అనసూర్య దంపతుల కుమారుడు టాటా లాల్ పుట్టినరోజు పురస్కరించుకుని శనివారం నాడు మాలోత్ కృష్ణ ఇంటికి చేరుకొని బియ్యం, పండ్లు, నిత్యవసర వస్తువులను అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మంగీలాల్ మాట్లాడుతూ మాలోత్ కృష్ణ తీవ్ర అనారోగ్యంతో వైద్యానికి కుటుంబ ఖర్చులకు, పిల్లల చదువులకు కూడా ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నారని తన శక్తి మేరకు తమ కుమారుని పుట్టినరోజు సందర్భంగా కొంత మేరకు తోడ్పాటు అందించగలిగారని, దాతలు ముందుకు రావాలని మానవత్వం చాటుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సింగరేణి సేవా సమితి స్ఫూర్తితో టాటా లాల్ పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం ఆదివాసి గ్రామాలలో నిరుపేద విద్యార్థినీ విద్యార్థులకు నిరుపేదలకు తమ శక్తి మేరకు ఎంతో కొంత సామాజిక సేవ నిర్వహిస్తున్నానని, కష్టాల్లో ఉన్న వారి ఆదుకునేటందుకు మనం వంద రూపాయలు ఖర్చు పెడితే అంతకుమించి మనకు లబ్ధి చేపడుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టాటా లాల్ కు పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగోత్ శేఖర్,లక్ష్మి, అనసూర్య, టాటా లాల్ తదితరులు పాల్గొన్నారు.



**– మణుగూరు ఏరియా సామాజిక కార్యకర్త ఔదార్యం.**
**– తమ కుమారుడు టాటా లాల్ పుట్టినరోజు సందర్భంగా వితరణ కార్యక్రమం.**

## తెలంగాణ ఆదివాసీ గిరిజన ఇసుక సొసైటీ ర్యాంపుల్లో ఆంధ్ర కాంట్రాక్టర్ల ఆగడాలు

**– ఆదివాసీ చట్టాలను ఉల్లంఘించిన రెవిన్యూ,మైనింగ్,టిజిఎండిసి శాఖలపై తక్షణమే చర్యలు తీసుకోవాలి**

తొలిఅడుగు, మణుగూరు, మే 31 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,భద్రాచలం ఆదివాసీ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మంత్రి సీతక్క,ఆదివాసీ ప్రజల అభివృద్ధి ఇసుక సొసైటీలలో రెడ్డిల పెత్తనం ఏంటి అని,న్యూడెమోక్రసీ నేత కామ్రేడ్ ముసలి సతీష్ సూటి ప్రశ్న. ఆదివాసీ ప్రాంతమైన చర్ల మండలాన్ని ఆంధ్ర కాంట్రాక్టర్లకు తాకట్టు పెట్టారనీ,ఆదివాసీ గిరిజన తెలంగాణ సొసైటీ ర్యాంపుల్లో ఆంధ్ర కాంట్రాక్టర్ల ఆగడాలపై చర్యలు తీసుకోవాలనీ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ అన్నారు.పోరాడి సాధించుకున్న తెలంగాణలో ఆంధ్రా కాంట్రాక్టర్ల పెత్తనం ఏంటి?రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏజెన్సీ ఇసుకను ఆంధ్ర రెడ్లకు దోచిపెడుతుండనీ

ఆదివాసీ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఆదివాసీ ఆడబిడ్డ ములుగు ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్రా మంత్రి సీతక్కలకు ఆదివాసీ ప్రజల అభివృద్ధిపై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న భద్రాచలం నియోజకవర్గంలోని ఇసుక రిచ్ లను సందర్శించాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీగా డిమాండ్ చేస్తున్నాం.భద్రాచలం నియోజకవర్గంలోని సొసైటీ ఇసుక ర్యాంపులను ఆంధ్ర కాంట్రాక్టర్లకు ఎందుకు తాకట్టు పెట్టారు? తెలంగాణ లో ఎవరు లేరా అని సూటి ప్రశ్న. చర్ల మండలంలో ఆంధ్ర కాంట్రాక్టర్ల ఆగడాలు శృతిమించి పోతున్నాయని ముసలి సతీష్ మండిపడ్డారు. ఆదివాసీ చట్టాలను లెక్కచెయ్యని ఆంధ్ర కాంట్రాక్టర్లు పరిమితికి మించి ఇసుక తవ్వకాలు జరుపుతూ అక్రమ మైనింగ్ కు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఆదివాసీ సొసైటీ సభ్యులతో పాటు ఆదివాసీ ప్రజానికానికి అందాల్సిన రోజువారీ ఉపాధి ఎక్కడ పోయిందని నిలదీశారు. నిత్యం జేసిబీలు, టిప్పర్ల మోతతో గోదావరి తీరం మొత్తం దద్దరిల్లుతుందన్నారు ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ సంపదను లూటీ చేసి ఆంధ్ర బడాబాబులు నేడు పోరాడి



సాధించుకున్న తెలంగాణలో సైతం అదే పంథాను కోన సాగిస్తున్నారని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సంపదను తమ సామాజిక వర్గమైన రెడ్లకు దోచిపెడుతున్నాడని అనడానికి చర్ల మండలంలో గల ఇసుక ర్యాంపులు చూస్తే ఇట్టే అర్థమవుతుందని అన్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వెయ్యడమే తప్పా? కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసినందుకు తెలంగాణ ప్రజానీకం ఛిగ్గుపడుతుంది అని ఆయన అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ కూడా మైనింగ్ ను ఆంధ్ర ప్రాంతానికి చెందిన వ్యక్తులకు దోచి పెట్టిందని పేర్కొన్నారు.మాకు ఏ పార్టీ ముఖ్యం కాదని, తాము ఏ పార్టీకి కొమ్ముకాయమని ఆదివాసీ ప్రజల అభివృద్ధే సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ లక్ష్యమని పేర్కొన్నారు. మొదట్లో ర్యాంపుల్లో అక్రమాలు కట్టడి అంటూ రేవంత్ సర్కారు చేసిన హడావుడి ఇప్పుడు ఏమైందని ప్రశ్నించారు. ఆదివాసీ ప్రాంతం, ఆదివాసీ ప్రజల అభివృద్ధి పై ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న ఆదివాసీ చట్టాలను ఉల్లంఘించిన రెవిన్యూ,మైనింగ్,టిజిఎండిసి శాఖల పై తక్షణమే చర్యలు తీసుకోవాలని న్యూ డెమోక్రసీగా డిమాండ్ చేశారు.లేదంటే కాంగ్రెస్ ప్రభుత్వం పతనం భద్రాచలం గడ్డ నుండే మొదలవుతోందని అన్నారు.వింత పోకడకు ఏ రోజుకైన పతనం తప్పదని హెచ్చరించారు.ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆదివాసీ చట్టల ఉల్లంఘనలు ఆపాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీగా డిమాండ్ చేస్తున్నాం. లేనియెడల ఆదివాసీ గిరిజన ప్రజలను కూడగట్టి ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం మట్ట నరసింహారావు, జోగారావు, రమేష్, రమాదేవి, కమల, సరిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సేవ చేయడమే నా యొక్క ధ్యేయం

**– మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్**





తొలి అడుగు, కల్వకుర్తి, మే 31 కల్వకుర్తి నియోజకవర్గం (ముద్విన్): కడ్తాల మండలం ముద్విన్ గ్రామపంచాయతీ పరిధిలోని కోర్వకొండ తండాలో బొడ్రాయి పండగకు బీఆర్ఎస్ శ్రేణులు 45,000/ వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ 25,000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించగా, కడ్తాల్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ 10000 రూపాయల ఆర్థిక సాయం అందించారు, కాగా మైసిగండి మాజీ సర్పంచ్ తులసి రామ్ నాయక్ 5000 రూపాయలు అందించగా, ఉపసర్పంచ్ పాండు 5000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదయ్య డైరెక్టర్ వెంకటయ్య లయక్ ఆలీ జంగయ్య మాజీ వార్డు సభ్యులు సౌజన్య రాజు నాయక్ మహేష్ యాదవ్ రాజు నాయక్ శ్రీను చందర్ దేవ్ గోపాల్ దేవేందర్ సంతోష్ దేవజా పాండు రెడ్డి శ్రీకాంత్ బాసు కాలే భాస్కర్ మహేందర్ సూర్య ప్రకాష్ మహేందర్ తండ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గోల్డ్ లోన్స్‌పై కేంద్రం కీలక నిర్ణయం.. కొత్త మార్గదర్శకాలు ప్రతిపాదనలో ఆర్‌బీఐ!

తొలిఅడుగు, ఇంట్లో ఉన్న బంగారాన్ని తాకట్టు పెట్టి రుణం తీసుకోవడాన్ని గోల్డ్ లోన్ అంటారు. దీనికి సంబంధించి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏకరీతి నియమాలను రూపొందించాలని నిర్ణయించింది. భారతదేశంలో బంగారాన్ని పెట్టుబడిగా భావిస్తారు. ఇది కష్ట సమయాల్లో ఉత్తమ మూలధనంగా ఉపయోగపడుతుంది. బహుశా ఈ నమ్మకం వల్లనే, పురాతన కాలం నుండి దేశంలో 'గోల్డ్ లోన్' లాంటి సౌకర్యం ఉంది. 'మదర్ ఇండియా' సినిమాలోని 'బిర్జు' ని మీరు గుర్తుంచుకునే ఉంటారు. అతను తన తల్లి తనఖా పెట్టిన గాజులను సుఖి లాలా నుండి విడిపించుకుంటాడు. ఎందుకంటే అతని తల్లి ఆ గాజులకు బదులుగా లాలా నుండి అప్పు తీసుకుంది. గతంలో, గ్రామాలు, పొరుగు ప్రాంతాలలో, ధనవంతులు లేదా వడ్డీ వ్యాపారులు తమ బంగారాన్ని తాకట్టుగా ఉంచి అవసరమైన వారికి నగదు ఇచ్చేవారు. అప్పుడు ఈ బంగారం తరచుగా జప్తు చేయడం జరిగేది. తరువాత, దీని నుండి ప్రజలను రక్షించడానికి, బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు బంగారు రుణాల అందించడం ప్రారంభించాయి. ఇప్పుడు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకులు, %చీదీఖీజ%ల ఈ బంగారు రుణ సౌకర్యాన్ని ఏకరీతి నిబంధనల పరిధిలోకి తీసుకురావాలని కోరుకుంటోంది. సామాన్యుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఆర్‌బిఐకి అనేక సూచనలు చేసింది. భారత రిజర్వ్ బ్యాంక్ రూపొందించిన బంగారు రుణాల కోసం ఏకరీతి నియమాల ముసాయిదాను ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవల విభాగం సమీక్షించింది. దీని తరువాత, కొత్త నిబంధనలను అమలు చేసే ముందు అనేక విషయాలను దృష్టిలో ఉంచుకోవాలని =దీ×ని కోరింది. సామాన్యులకు బంగారు రుణం అవసరమని దృష్టిలో ఉంచుకుని, కొత్త నిబంధనలను అమలు చేస్తున్నప్పుడు, చిన్న మొత్తాలకు రుణాలు తీసుకునే వారిపై ప్రతికూల ప్రభావం చూపకూడదని ప్రభుత్వం పేర్కొంది. అంతే కాదు, వీలైతే, రూ. 2 లక్షల వరకు బంగారు రుణం తీసుకునే వ్యక్తులను ఆర్‌బిఐ ఈ కఠినమైన నిబంధనల పరిధికి దూరంగా ఉంచాలి. తద్వారా చిన్న రుణగ్రహీతలు త్వరగా, సకాలంలో బంగారు రుణాన్ని పొందవచ్చు. ఈ బంగారు రుణ నియమాలను సరిగ్గా అమలు చేయడానికి సమయం పడుతుంది. కాబట్టి, దాని సన్నాహాలు పూర్తి చేసిన తర్వాత, జనవరి 1, 2026 కి ముందు దీనిని అమలు చేయకూడదని కేంద్ర మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ సూచనలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సమీక్షిస్తోంది. త్వరలో దానిపై నిర్ణయం తీసుకోవచ్చు. అదే సమయంలో, ప్రభుత్వం తన సూచనలపై, ఈ విషయానికి సంబంధించిన అన్ని వాటాదారులను ఆర్‌బిఐ సంప్రదిస్తుందని ఆశాభావం వ్యక్తం చేసింది.

# సంపాదకీయం

ఆర్థిక వ్యవస్థపై అంకెల గారడీ

భారతదేశం 4 ట్రిలియన్ల డాలర్ల జిడిపి మార్క్‌ను దాటి, జపాన్‌ను అధిగమించి ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. ఇది గొప్ప విజయమని వేడుక చేసుకుంటున్నారు. కానీ నిశితంగా పరిశీలిస్తే ఆనందాన్ని తగ్గించే ముఖ్యమైన ఆర్థిక సవాళ్లు వెల్లడవుతాయి. ఈ వృద్ధి చేరిక గురించి ఎన్నో ప్రశ్నలు తలెత్తుతాయి. తక్కువ తలసరి జిడిపి ద్వారా దెబ్బతిన్న మైలురాయి భారతదేశం మొత్తం జిడిపి 1.4 బిలియన్లకు పైగా ఉన్న, అధిక జనాభాను ప్రతిబింబిస్తున్నప్పటికీ, దాని తలసరి జిడిపి వేరే కథను చెబుతుంది. భారతదేశం 2,878 డాలర్ల వద్ద ఉంది. జపాన్ 33,138 డాలర్లు, యుకె 55,000 డాలర్లు కంటే చాలా వెనుకబడి ఉంది. ఈ స్పష్టమైన అసమానత ఆర్థిక వృద్ధి ప్రయోజనాలు సగటు పౌరుడికి చేరడం లేదని, వ్యక్తిగత శ్రేయస్సు కోట్లాది మందికి అందుబాటులో లేదు. రైతాంగం, కార్మికులు, విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగస్థులు దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. ఆర్థికమాంద్యం సంకేతాలు ఇటీవల డేటాని పరిశీలిస్తే ఆందోళనకరమైన చిత్రాన్ని చిత్రీకరిస్తుంది. గృహ పొదుపులు ఫైనాన్షియల్ ఇయర్ 2020లో 11.61 లక్షల కోట్ల నుంచి ఫైనాన్షియల్ ఇయర్ 25లో 6.52 లక్షల కోట్లకు పడిపోయాయి. ఇది తగ్గిన ఆర్థిక భద్రతను సూచిస్తుంది. ఫైనాన్షియల్ ఇయర్ 25 లో బంగారంపై రుణాలు 71% పెరుగుదల చాలా మంది భారతీయులు ప్రాథమిక అవసరాలను తీర్చడానికి ఆస్తులు రద్దు చేస్తున్నారు అని సూచిస్తుంది. వినియోగదారు మార్కెట్ కూడా ఇబ్బందిపడుతున్నాయి. ఫైనాన్షియల్ ఇయర్ 2025లో ఆటో అమ్మకాలు 6% స్వల్పంగా పెరిగాయి. ద్విచక్ర వాహనం, వినియోగ వస్తువులు (ఎఫ్ఎంసిజి) అమ్మకాలలో మందగమనంతోపాటు, బలహీనమైన డిమాండ్‌ను సూచిస్తున్నాయి. ఆర్థిక బాధ, మానవ నష్టం ఈ సవాళ్ల మానవ నష్టం ఆందోళనకరమైనది. ఆర్థిక సంక్షోభం రోజుకు 19 ఆత్మహత్యలతో ముడిపడి ఉంది. ప్రతి గంటకు ఇద్దరు రైతులు తమ ప్రాణాలను బలిగొంటారు. ఈ గణాంకాలు వ్యవసాయంలో లోతుగా పాతుకుపోయిన సమస్యలను విస్తృతమైన ఆర్థిక ఒత్తిడిని సూచిస్తున్నాయి. అప్పు, నిరుద్యోగాన్ని పరిష్కరించడానికి లక్ష్యంగా చేసుకున్న జోక్యాల అవసరాన్ని నొక్కిచెబుతున్నాయి. మధ్యతరగతి పోరాటాలు, తక్కువ వేతనాలు భారతదేశ మధ్యతరగతి, తరచుగా ఆర్థిక వృద్ధికి ఇంజిన్‌గా పరిగణించబడుతుంది. తీవ్ర ఒత్తిడిలో ఉంది. సగటు మధ్య తరగతి ఆదాయం సంవత్సరానికి రూ. 2.6 లక్షలు (నెలకు రూ. 22,000). ఇది 1820లో వలస రాజ్యాల ముందు భారతదేశంతో పోల్చదగిన స్థాయి. ద్రవ్యోల్బణంతో కలిసిన ఈ స్తబ్దత కొనుగోలు శక్తిని తగ్గించింది. అదనంగా, భారతదేశం సగటు గంట వేతనం ప్రపంచవ్యాప్తంగా ఐదవ అత్యల్ప స్థానంలో ఉంది. ఇది నైపుణ్యం కలిగిన, నైపుణ్యం లేని కార్మికులను తక్కువ ఆదాయ చక్రంలో బంధిస్తుంది. వ్యవస్థాగత సమస్యలు కఠినమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. ఆర్థిక కథనం వ్యవస్థాగత సవాళ్లతో మరింత క్లిష్టంగా ఉంది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద ఉద్యోగాలకు పెరుగుతున్న డిమాండ్ గ్రామీణ ప్రాంతాల్లో నిరంతర నిరుద్యోగాన్ని సూచిస్తుంది. జనాభాలో దాదాపు 60% మంది 800 మిలియన్లకు పైగా భారతీయులకు ప్రభుత్వం ఉచిత రేషన్ పంపిణీ విస్తృతమైన పేదరికం, ఆహార అభద్రతను హైలైట్ చేస్తుంది. సమగ్ర వృద్ధికి పిలుపు భారతదేశంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడం గర్వకారణం అయినప్పటికీ, జీవన ప్రమాణాలను మెరుగుపరచకపోతే జిడిపి పరిమాణం మాత్రమే ఖాళీ కొలమానం అని నిపుణులు తెలుపుతున్నారు. ప్రజల శ్రేయస్సులో పురోగతికి సరైన అర్థం ఉండాలి. దేశంలో కోట్లాది మంది ప్రాథమిక అవసరాల కోసం పోరాడుతుంటే, దేశం నాలుగవ పెద్ద ఆర్థిక వ్యవస్థ అయింది అని సంబరపడాలా?.విధాన నిర్ణేతలు సమగ్ర వృద్ధిని నిర్ధారించడం, నాణ్యమైన ఉద్యోగాలను సృష్టించడం ఆదాయ అసమానతలను పరిష్కరించడం వంటి సవాలును ఎదుర్కొంటున్నారు. ఈ ప్రయత్నాలు లేకుండా, భారతదేశ ఆర్థిక మైలురాయి దాని పౌరుల వాస్తవాల నుండి డిస్‌కనెక్ట్ చేయబడిన గణాంకాలుగా మిగిలిపోయే ప్రమాదం ఉంది. ప్రజలకు విద్య, ఆరోగ్యం, ఆహారం, పర్యావరణం, మెరుగైన జీవనం, సాధికారత వైపు అడుగులు వేయకుండా కేవలం అంకెల గారడీ నమ్ముకొని సంబరపడితే తీవ్ర అనర్థాలకు దారితీస్తుంది. వాపును చూసుకొని బలమనుకుంటే అంతే సంగతి.

## సిసిసి జనగామ యూట్యూబ్ ఛానల్ లో విడుదలైన ప్రజాకవి జి.వై.గిరి రాసిన రాబోయే రోజుల్లో పాట ప్రోమో





తొలిఅడుగు, జనగామ, మే 31 : ప్రజాకవి జి.వై.గిరి రచించిన రాబోయే రోజుల్లో అనే అభ్యుదయ గీతాన్ని శనివారం సిసిసి జనగామ యూట్యూబ్ ఛానల్ లో ప్రోమో విడుదల చేశారు. ఈ విషయాలను శనివారం జనగామలో నిర్వాహకులు వెల్లడించారు. జనగామలోని జె ఎస్ కె మ్యూజికల్ రికార్డింగ్ స్టూడియో లో ప్రముఖ సంగీత దర్శకుడు చిలుమోజు సాయికిరణ్ సంగీతాన్ని అందించి రికార్డింగ్ చేశారు. ఛానల్ సిఇఓ, ప్రముఖ గాయకులు జి.కృష్ణ, గాయని గాయకులు మచ్చ రేష్మా, మారపాక దేవిక, అయిలా సోమనర్సింహచారి, పెట్లోజు సోమేశ్వరాచారి, రంగరాజు ప్రసాద్ తో కలిసి పాడారు. డిఒపి,ఎడిటింగ్ శ్రీకాంత్ నాయక్ చేశారు. ఈ సందర్భంగా ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్ కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి మాట్లాడుతూ వీడియో చిత్రీకరణ చేసి జి.వై. గిరి 21వ వర్ధంతి సందర్భంగా పాటను అప్లోడ్ చేస్తున్నామని అన్నారు. గతంలో ఛానల్ కార్యక్రమాలను వీక్షించి ఆదరించిన తీరుగానే ఈ పాటను ఆదరిస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఫుట్ పాత్ పై కబ్జాలు తొలగించి ట్రాఫిక్ ను నియంత్రించాలి

**– మాదకద్రవ్యలపై విద్యార్థులకు అవగాహనా సదస్సులు నిర్వహించాలి**

**– సమీక్షా సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**



తొలిఅడుగు, నిజామాబాద్, మే 31 : నిజామాబాద్ నగరంలో ఫుట్ పాత్ లపై కబ్జాలు తొలగించి ట్రాఫిక్ ను నియంత్రించాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. శనివారం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో జిల్లా పోలీస్ కమీషనర్ సాయి చైతన్య, నగర మున్సిపల్ కమీషనర్ దిలీప్ కుమార్, ఉన్నత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యంత పెద్ద నగరాలలో ఒకటైన ఇందూర్ నగర అభివృద్ధి, సుందరికరణకు అందరం సమిష్టి కృషితో ముందుకు పోవాలన్నారు. నగరంలో జనాభా పెరుగుతున్న క్రమంలో ప్రజలు నిత్యం ట్రాఫిక్ సమస్యను ఎదురుకుంటున్నారని అన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ఫుట్ పాత్ కబ్జాలు, సిగ్నల్ పాయింట్స్, వన్ వే రోడ్, పార్కింగ్ విషయాలలో కఠిన నిర్ణయాలు తీసుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలేత్తకుండా చూసుకోవాలన్నారు. ఇందూర్ జిల్లాలో డ్రగ్స్ , గంజాయి మహమ్మారి విచ్చలవిడిగా సరఫరా జరుగుతుందని వందల మంది యువత తమ బంగారు భవిష్యత్తు మత్తులో చిత్తూ చేసుకుంటున్నరని అన్నారు. గంజాయి , డ్రగ్స్ మారకద్రవ్యలు సరఫరా చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకొని ఉక్కుపాదం మోపాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాల, కళాశాల క్యాంపస్ లో మాదకద్రవ్యలపై విద్యార్థులకు అవగాహనా సదస్సులు నిర్వహించాలని విజ్ఞప్తి చేసారు.నగరంలో గ్యాంగ్ వార్ లతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న అల్లరి మూకలను ఉపేక్షించేది లేదు అన్నారు లా అండ్ ఆర్డర్ అదుపు చేయడంలో పోలీస్ శాఖ కఠినంగా వ్యవహారించాలన్నారు. అర్ధరాత్రి వరకు విచ్చలవిడిగా దుకాణాలు నడుపుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటు గత కొద్ది రోజుల నుండి నిర్ణీత సమయానికి మూసివేయడంలో విజయం సాధించిన పోలీస్ శాఖను




ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ రాజావెంకట్ రెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ, ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్ఆర్ డిగ్రీ కళాశాలకు యూజీసీ ఆధ్వర్యంలో స్వయం ప్రతిపత్తి హెూదా



తొలి అడుగు, నిజామాబాద్, మే 31 : తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్న ప్రముఖ విద్యా సంస్థ ఎస్ ఎస్ ఆర్ డిగ్రీ కళాశాలకు 2025-26 విద్యా సంవత్సరం నుండి నూతనంగా యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ), న్యూ ఢిల్లీ వారు స్వయం ప్రతిపత్తి హెూదాను కల్పించారు.ఈ గుర్తింపు ద్వారా కళాశాల విద్యా ప్రాముఖ్యత, సృజనాత్మకత, సమగ్ర విద్యా అభివృద్ధి దిశగా సాగుతున్న ప్రయాణంలో ఓ కీలక



మైలురాయిగా నిలిచింది. స్వయం ప్రతిపత్తిలో, కళాశాలకు స్వంత పాఠ్య ప్రణాళిక రూపొందించుకోవడం, కొత్త కోర్సులను ప్రవేశపెట్టడం, అధునిక విద్యా అవసరాలు, పరిశ్రమ అవసరాలను ప్రతిబింబించే విధంగా విద్యార్థులను తిర్చిదిద్దడం స్వయంగా కళాశాల పరీక్షల నిర్వహణ, మూల్యాంకన విదానాలను స్వేచ్ఛగా అమలు చేసే అవకాశం లభిస్తుంది.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డా.ఎం. మరయ్య గౌడ్ మాట్లాడుతూ, "స్వయం ప్రతిపత్తి హెూదా మా గత 33 సం॥ల నిరంతర కృషికి గౌరవ సూచకమే కాక, భవిష్యత్తుకు సంబంధించిన బాధ్యతను సూచిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులలో మెరుగైన నైపుణ్యా కల్పిచడం, జ్ఞానం కల్పించే దిశగా వినియోగించుకుంటాం" అని గర్వంగా పేర్కొన్నారు.ఈ హెూదా కళాశాల స్థిరమైన విద్యా ప్రదర్శన, అధిక నాక్ రేటింగ్ (స్కోరు),పరిపాలన, అధ్యాపక అభివృద్ధిలో నిరూపితమైన ట్రాక్ రికార్డు ఆధారంగా లభించింది.కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు మరియు పూర్వ విద్యార్థులు యూజీసీ, తెలంగాణ విశ్వ విద్యాలయం, ఈ ప్రయాణంలో మద్దతు ఇచ్చిన అందరు భాగస్వాములకు ఎస్ ఎస్ ఆర్ తరుపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.





# తమ భూమిని కబ్జా చేశారని ప్రశ్నిస్తే అట్రాసిటీ కేసులు బనాయిస్తున్నారు

**– భూకబ్జాదారునిపై చర్యలు తీసుకోవాలి– విలేకరుల సమావేశంలో బాధితుల ఆవేదన**




తొలిఅడుగు, నిజామాబాద్, మే 31 :తమ భూమిని కబ్జా చేశారని ప్రశ్నిస్తే తమపై అట్రాసిటీ కేసులు బనాయిస్తూ దౌర్జన్యానికి దిగుతున్నారని బాధితులు ఆరోపించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భూమి యాజమాని సింహాద్రి వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ తమకు నిజామాబాద్ జిల్లాలోని నవీపేట మండలం మద్దేపల్లి గ్రామ శివారులో 7 ఎకరాల 35 గుంటల భూమి మాకు ఉండేదని, మా భూమిని కాట్రోత్ రవికుమార్ అనే వ్యక్తి కబ్జాకు పాల్పడుతున్నారని బాధితుడు ఆరోపించాడు. మాభూమిలోకి వెళ్లి మేము పొలం వేసుకున్న మాకు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, వేసిన పొలాన్ని కోసుకొని మరీ అమ్ముకున్నారని, ఎవరైనా ఆయనను ప్రశ్నిస్తే అట్రాసిటీ కేసులు పెడుతున్నారని ఆయన ఆరోపించారు. మా భూమి సర్వే నెంబర్ 193,194,195,189,199 లో 5 ఎకరాల 17 గుంటలు భూమిని కట్రోత్ రవి, వాళ్ళ తండ్రి ని మేము 2005 వ సంవత్సరంలో అమ్మినామన్నారు. మిగిలిన 2 ఎకరాల 8 గంటల భూమిని ఆయన కబ్జా చేసుకున్నారని బాధితులు తెలిపారు. ధరణిలో ఎమ్మార్వోలు చేసిన తప్పుల వలన, మాకు ఈ పరిస్థితి వచ్చిందని అన్నారు.మాపై అన్ని మీడియాలలో తప్పుడు కథనాలు పెట్టి తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అలాంటి వార్తలను నమ్మద్దని, వాస్తవాలు చెప్పడానికే విలేకరుల ముందుకు వచ్చిన ట్లు తెలిపారు. నాకు జీవనాధారం ఈ భూమి తప్ప వేరే ఏమీ లేదని, అడ్డొస్తే మా పైన అట్రాసిటీ కేసులు పెట్టి మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, దీనిపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మా పరిస్థితులను చూసి మాకు న్యాయం చేసేలా చూడాలని బాధితులు విజ్ఞప్తి చేశారు.







# భారత వీర వనితల నారి శక్తికి నిదర్శనం అహల్య భాయ్

**– అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**





తొలిఅడుగు, నిజామాబాద్, మే 31 : అహల్య భాయ్ హెూల్కర్ 300వ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి అధ్యక్షతన గోల్ హనుమాన్ చౌరస్తా నుండి మార్కండేయ మందిరం వరకు నిర్వహించిన ర్యాలీలో ముఖ్యఅతిథిగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ లోక మాత మహారాణి అహల్యాబాయి హెూల్కర్ మహిళా నారి శక్తికి నిదర్శనంగా నిలుస్తూ మహిళా సాధికారాతకు ఎనలేని కృషి చేసారన్నారు.ఆమె హిందూ దేవాలయాల నిర్మాణానికి గొప్ప మార్గదర్శకురాలు నిర్మాణకర్త అన్నారు. అహల్య భాయ్ భారతదేశం అంతటా వందలాది దేవాలయాలతో పాటు ద్వారక నుంచి మొదలుకొని వారణాసి, ఉజ్జయిని, నాసిక్, గయ, వైద్యనాథ్ ఆలయం (మహారాష్ట్ర) వంటి ప్రాంతాల్లో ధర్మశాలలు నిర్మాణం చేశారన్నారు.1780లో ప్రసిద్ధ కాశీ విశ్వనాథ ఆలయ పునరుద్ధరణ, మరమ్మత్తు ఆమె అత్యంత ముఖ్యమైన కృషి చేసారన్నారు. పాక్ ఉగ్ర దేశం భారీ షెల్లింగ్ కి ప్రయత్నం చేస్తుంటే మన భారత సైన్యం ఏడు గురు ఆడబిడ్డలు చేసిన దాడికి తోక ముడిచి పారిపోయిన సందర్భం ఈ దేశ నారి శక్తికి నిదర్శనం అన్నారు. నేడు సమాజంలో హిందువులపై జరుగుతున్నా దాడులు, హిందూ దేవాలయాలపై దాడులను హిందువులుగా అందరం సంఘాటీతం అయి ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలు పేద విద్యార్థుల పాలిట దేవాలయాలు



తొలిఅడుగు, ధర్మపురి, మే 31 : ప్రభుత్వ విద్యాశాఖ మరియు జిల్లా విద్యాశాఖ యొక్క ఆదేశాల మేరకు గతంలో విద్యార్థులు లేక మూసివేసిన పాఠశాలలను మళ్లీ పున: ప్రారంభం కోసం కుమ్మరిపల్లి గ్రామంలో మండల విద్యాధికారి ప్రభాకర్ గారి ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు యువజన సంఘాల నాయకులు మరియు తల్లిదండ్రులతో ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభాకర్ గారు మాట్లాడుతూ ప్రభుత్వం నాణ్యమైన ఆంగ్ల మాధ్యమంలో విద్యను, ఉచిత పుస్తకాలు, రెండు జతల దుస్తులు, రుచికరమైన మధ్యాహ్న భోజనం మరియు ఈ సంవత్సరం నుండి విద్యార్థులకు ఉచిత నోట్బుక్కుల పంపిణీ కూడా చేయడం జరుగుతుందని , ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ జిల్లా కార్యదర్శి నీలం సంపత్,సిఆర్పి వైద్య వెంకటేశ్వర్లు, గ్రామ ప్రజాప్రతినిధులు కొప్పుల సాగర్, వేల్పుల రవి, ముచ్చర్ల తిరుపతి, పాఠశాల సహాయకులు సత్యనారాయణ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# 2024-25 జీడీపీ వృద్ధి 6.5 శాతం

తొలిఅడుగు: గత ఆర్థిక సంవత్సరం (2024–25) నాలుగో త్రైమాసికం (క్యూ4)లో జీడీపీ వృద్ధి రేటు మార్కెట్ అంచనాలను మించి ఏడాది గరిష్ఠ స్థాయి 7.4 శాతానికి పెరిగింది. ప్రైవేట్ వినియోగం పుంజుకోవడంతో పాటు నిర్మాణం, తయారీ రంగాలు మంచి పనితీరును కనబర్చడం ఇందుకు దోహదపడింది. క్యూ4 వృద్ధి దన్నుతో 2024–25 ఆర్థిక సంవత్సరం మొత్తానికి జీడీపీ వృద్ధి 6.5 శాతంగా నమోదైంది. ఇది నాలుగేళ్ల కనిష్ఠ స్థాయి, 2023–24 వృద్ధి రేటు 9.2 శాతంతో పోలిస్తే బాగా తగ్గినప్పటికీ, ఈ ఫిబ్రవరిలో కేంద్ర ప్రభుత్వం అంచనా వేసిన స్థాయిలోనే ఉంది. అంతేకాదు, చైనాతో పోలిస్తే భారత్ మెరుగైన స్థితిలో ఉంది. ఈ జనవరి–మార్చిలో చైనా జీడీపీ వృద్ధి 5.4 శాతమే. వార్షిక, త్రైమాసిక వృద్ధిపరంగా ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న బడా ఆర్థిక వ్యవస్థగా భారత్ తన అగ్రస్థానాన్ని కొనసాగించింది. వరుసగా నాలుగేళ్లుగా భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లోకెల్లా అధిక వృద్ధిని నమోదు చేస్తోంది. గత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి భారత ఆర్థిక వ్యవస్థ పరిమాణం రూ.330.68 లక్షల కోట్లకు (3.9 లక్షల కోట్ల డాలర్లు) చేరుకుంది. తద్వారా ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. అమెరికా, చైనా, జర్మనీ, జపాన్ మొదటి నాలుగు స్థానాల్లో ఉన్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం (2025–26)లో 6.3–6.8 శాతం వృద్ధి రేటుతో భారత్ జపాన్ను అధిగమించి నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే అవకాశాలున్నాయి. మరికొన్నేళ్లలో భారత ఎకానమీ సైజు 5 లక్షల కోట్ల డాలర్లకు చేరుకోవచ్చని అంచనా.

# సింగరేణిలో భూములు కోల్పోతున్న ఆదివాసి రైతు కుటుంబాలకు శాశ్వత ఉద్యోగాలు ఇవ్వాలి

మణుగూరు, మే 31 తొలిఅడుగు: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని రైతులు ఈరోజు కొత్తగూడెం వచ్చిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లుబట్టి విక్రమార్క మరియు కొత్తగూడెం శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావుకి తిర్లాపురం రైతులు కలసి సింగరేణిలో భూములు కోల్పోతున్నందున అలాగే సీతారామ ప్రాజెక్టు,%దీూూ% వల్ల భూములు కోల్పోయి పూర్తిగా నిరాశ్రేయులం అవుతున్నామని, శాశ్వత ఉద్యోగాలు లేకపోతే మా బతుకులు అగమ్య గోచరంగా మారుతాయని ఇకనైనా ప్రభుత్వం సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి ఏజెన్సీ ప్రాంతంలో భూముల కోల్పోతున్న ఆదివాసీ రైతులకు సింగరేణిలో ఉద్యోగం కల్పించి మా బతుకుల్లో వెలుగులు నింపాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన డిప్యూటీ సీఎం వెంటనే సింగరేణి%జవీడవీణ% బలరాం నాయక్ కి శాశ్వత ఉద్యోగాలు కల్పించడానికి చొరవ చూపాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సోడే రవికుమార్ దొర, కోడి నాగరాజు, కుంజ ఆనంద్, పాయం ప్రవీణ్, మడి నరసింహారావు, కుంజ వెంకటేశ్వర్లు, బాడిస చెన్నారావు పాల్గొనడం జరిగింది.




**– రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లుబట్టి విక్రమార్క మరియు కొత్తగూడెం శాసనసభ్యుల కూనంనేని సాంబశివరావుకి వినతి పత్రం అందజేసిన ఆదివాసి రైతులు**

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక



# కీర్తి సురేష్ తెలివైన నిర్ణయం

తొలిఅడుగు: మహానటితో ఎంతో గొప్ప పేరు తెచ్చుకున్నా హిట్ల కన్నా ఎక్కువ ఫ్లాపులతో ప్రయాణం చేస్తున్న కీర్తి సురేష్ కు పెళ్ళయాక కూడా ఆఫర్లు బాగానే వస్తున్నాయి. బాలీవుడ్ డెబ్యూ బేబీ జాన్ తీవ్రంగా నిరాశపరిచినా రాజ్ కుమార్ రావుతో సెక్టార్ 36లో ఛాన్స్ రావడం గురించి బాలీవుడ్ మీడియా ప్రత్యేకంగా ప్రస్తావిస్తోంది. విద్యా వ్యవస్థపై తీవ్ర విమర్శనాస్త్రంగా రూపొందబోయే ఈ సినిమాకు ఆదిత్య నింబాల్కర్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇందులో హీరోయిన్ పాత్ర ఎక్కువ పెర్ఫార్మన్స్ డిమాండ్ చేస్తుందట. అందుకే ఏరికోరి మరీ కీర్తి సురేష్ ని తీసుకున్నట్టు లేటెస్ట్ అప్డేట్. అయితే మన మ్యాటర్ దాని గురించి కాదు లెండి.ఇటీవలే సూర్య హీరోగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో ప్యాన్ ఇండియా మూవీ మొదలైన సంగతి తెలిసిందే. సూర్యకు జోడిగా మమిత బైజుని తీసుకున్నారు. నిజానికి మొదటి ఛాయస్ గా కీర్తి సురేష్ ని అడిగారట. కానీ తను అప్పటికీ విజయ్ దేవరకొండ – రవికిరణ్ కోలా కాంబోతో దిల్ రాజు నిర్మాణంలో తెరకెక్కబోయే రౌడీ జనార్ధనా కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఏదో ఒకటి మాత్రమే ఎంచుకునే పరిస్థితి వచ్చిందట. కీర్తి సురేష్ ఆల్రెడీ సూర్యతో గ్యాంగ్ చేసింది. మహానటిలో విజయ్ దేవరకొండ క్యామియో చేశాడు కానీ ఇద్దరి మధ్య కాంబినేషన్ సీన్లు లేవు. ఈ కారణంగా రౌడీ జనార్ధనా వైపు మొగ్గు చూపినట్టు అర్థమవుతోంది. అందరు స్టార్ హీరోలతో నటించాలన్న టార్గెట్ పెట్టుకున్న కీర్తి సురేష్ దానికి అనుగుణంగానే ప్లాన్ చేసుకుంటోంది. గతంలో చిరంజీవి చెల్లెలిగా భోళా శంకర్ ఆఫర్ ని సాయిపల్లవి తిరస్కరిస్తే దాన్ని కీర్తి సురేష్ అందిపుచ్చుకుంది. రజనీకాంత్ చెల్లెలిగా పెద్దన్నలో పోటీ పడి నటించింది. వీటి ఫలితాలు నిరాశపరిచినా తెలుగు తమిళ సీనియర్ స్టార్లతో నటించిన సంతృప్తి మిగిలింది.

# మనోజ్ వాడకం రెండు రకాలుగా జరగాలి




తొలిఅడుగు: నిన్న భైరవం పెద్ద ఎత్తున విడుదలయ్యింది. ఖలేజా రీ రిలీజ్ వల్ల ఓపెనింగ్స్ ప్రభావితం చెందినప్పటికీ మెల్లగా టాక్ ఊపందుకుని వీకెండ్ కంతా వసూళ్లు పెరుగుతాయనే నమ్మకంతో టీమ్ ఉంది. ఇది బెల్లంకొండ సాయిశ్రీనివాస్ కంబ్యాక్ అయినా అధిక శాతం ప్రేక్షకులకు దీని మీద ఆసక్తి కలగడానికి కారణం మంచు మనోజ్. తను ఫుల్ లెన్త్ రోల్ లో చివరిసారి కనిపించింది 2017లో. ఒక్కడు మిగిలాడు తర్వాత మాయమైపోయాడు. తర్వాత ఓ రెండు క్యామియోలు చేసినా జనాలకు రీచవ్వలేదు. మొత్తంగా తొమ్మిది సంవత్సరాల గ్యాప్ తర్వాత ఇప్పుడీ భైరవం ద్వారా రీ ఎంట్రీ ఇచ్చాడు.నెగటివ్ టచ్ ఉన్న గజపతి పాత్రలో ,మంచు మనోజ్ ఫ్యాన్స్ కి బాగా నచ్చేశాడు. అక్కడక్కడా కొన్ని సన్నివేశాల్లో గొంతును మరీ గంభీరంగా పెట్టి అరిచినట్టు అనిపించినా ఓవరాల్ గా చూసుకుంటే తన క్యారెక్టర్ వరకు బెస్ట్ ఇవ్వడానికి ప్రయత్నించాడు. ముఖ్యంగా నారా రోహిత్ తో తన కాంబినేషన్ సీన్లు బాగా వచ్చాయి. నెక్స్ట్ మిరాయ్ లో కూడా మనోజ్ విలన్ గానే చేస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవలే వచ్చిన టీజర్ లో క్లారిటీ వచ్చేసింది. ఈ రెండు కనక బాగా క్లిక్ అయితే మనోజ్ రూపంలో టాలీవుడ్ కో కొత్త విలన్ దొరికినట్టే. అయితే హీరోగానూ తనతో సినిమాలు చేసేందుకు నిర్మాతలు ఉండటం గమనించాల్సిన విషయం. కుటుంబ వివాదంలో తరచు నలుగుతున్న మనోజ్ ఈ మధ్య మంచి జోష్ తో కనిపిస్తున్నాడు. భైరవం ప్రమోషన్ ఇంటర్వ్యూల్లో అందరితో సరదాగా మాట్లాడుతూ జోకులు పేలుస్తూ వాటిని నిలబెట్టాడు. ఒకపక్క నారా రోహిత్, సాయిశ్రీనివాస్ ఎంత మాట్లాడినా వాళ్ళను డామినేట్ చేసేలా తన కామెడీ టైమింగ్ తో బాగా నవ్వించాడు.

# కన్నప్ప హార్డ్ డిస్క్ ఘటన విష్ణు చెప్పిన ట్విస్టులు

తొలిఅడుగు: ఇటీవలే కన్నప్ప హార్డ్ డిస్క్ మాయమయ్యిందంటూ వచ్చిన వార్త ఇటు ఇండస్ట్రీ వర్గాల్లో, అటు సోషల్ మీడియాలో సెన్సేషనల్ టాపిక్ అయ్యింది. అంత పెద్ద ప్యాన్ ఇండియా మూవీకి సంబంధించిన కంటెంట్ కొరియర్ లో పంపడం ఏమిటంటూ ఫ్యాన్స్ షాక్ తిన్నారు. అయితే దీనికి సంబంధించిన వివరణ అడిగేందుకు మంచు విష్ణు టాలీవుడ్ మీడియాకు అందుబాటులోకి రాలేదు. ఇవాళ చెన్నైలో జరిగిన ఈవెంట్ లో కొన్ని ముఖ్యమైన విషయాలు పంచుకున్నాడు. ఫ్యామిలీ సంగతులు వద్దంటూ అసలు హార్డ్ డిస్క్ చోరీ వెనుక ఏం జరిగింది, ఎవరెవరు ఉండొచ్చనే కోణం ఎక్స్ ప్లయిన్ చేశాడు. ఆ సారాంశం చూద్దాం. కన్నప్ప డిజిటల్ వెర్షన్ మూడు కాపీలను హాలీవుడ్ స్టూడియోలో, మరో రెండు హైదరాబాద్ లో భద్రపరిచారు. స్థానికంగా ఉన్న కాపీలు ఒకటి డిఐ టెక్నీషియన్, మరొకటి ఆఫీస్ కోసం పంపుతారు. సేఫ్టీ బ్యాకప్ చేసుకోవడం అందరూ చేసేదే. కన్నప్ప విఎఫ్ఎక్స్ మొత్తం ఎనిమిది కంపెనీలు చూస్తున్నాయి. విదేశాల్లో రెండు ఉండగా హైదరాబాద్, ముంబై, చెన్నై కలిపి మూడున్నాయి. డిస్క్ పోయిన వార్త విష్ణు ద్వారా బయటికి రాలేదు. పోలీస్ కంప్లయింట్ ఇచ్చాక అక్కడి నుంచి రిపోర్టర్ కు వేరే మార్గంలో సమాచారం అందింది. మాములుగా ముంబైలో పూర్తయిన వర్క్ ని ప్రసాద్ ల్యాబ్స్ లో డౌన్లోడ్ చేసుకుని చూసుకోవచ్చు. కానీ ఓసారి ఇబ్బంది ఎదురు కావడంతో ముంబై కంపెనీ ఆ సన్నివేశాలను ఒక డిస్క్ లో పొందుపరిచి కొరియర్ చేసింది. మాములుగా వీటికి రెండు అడ్రెస్ ఇస్తారు. ఒకటి ఆఫీస్, మరొకటి మోహన్ బాబు ఇల్లు. 15 సంవత్సరాలుగా ఇదే ఫాలో అవుతున్నారు.






# సరికొత్తగా 'పోలీస్ కంప్లెయింట్'

తొలిఅడుగు: భిన్న పాత్రలు, వైవిధ్యమైన చిత్రాలతో వరలక్ష్మి శరత్ కుమార్ తనకంటూ ఓ ప్రత్యేకతను చాటుకున్నారు. తాజాగా తెలుగులో 'పోలీస్ కంప్లెయింట్' చిత్రంతో ఆమె ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. సూపర్‌స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా ఈ చిత్రంలోని వరలక్ష్మి శరత్ కుమార్ ఫస్ట్‌లుక్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఈ సినిమాలో పవర్‌ఫుల్ క్యారెక్టరైజేషన్‌తో పాటు, తొలిసారి ఆద్యంతం వినోదాన్ని అందించే పాత్రలో ఆమె నటించడం విశేషం. ఈ చిత్రాన్ని ఎమ్మెస్కె ప్రమిద శ్రీ ఫిలిమ్స్, శ్రీ విష్ణు గ్లోబల్ మీడియా సంస్థల సంయుక్త బ్యానర్లలో సింగపూర్ బాలకృష్ణ, మల్లెల ప్రభాకర్ సంయుక్తంగా నిర్మిస్తుండగా, దర్శకుడు సంజీవ్ మేగోటి తెరకెక్కిస్తున్నారు. నవీన్ చంద్ర, కృష్ణ సాయి, రాగిణి ద్వివేది, రవిశంకర్, ఆదిత్య ఓం, అమిత్, దిల్ రమేష్, రాజశ్రీ నాయర్, సింగపూర్ బాలకృష్ణ, దుగ్గిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీహర్ష కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు సంజీవ్ మేగోటి మాట్లాడుతూ.. 'చైన్ రియాక్షన్ ఆఫ్ కర్మ' అనే కాన్సెప్ట్ ఆధారంగా తెరకెక్కి స్తున్నాం. మనం చేసే ప్రతి చర్యకి ఫలితంగా అదే తిరిగి మనకే వస్తుందని కాన్సెప్ట్‌తో, హర్రర్ థ్రిల్లర్ నేపథ్యంగా సరి కొత్తగా చూపించే ప్రయత్నం చేస్తున్నాం. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది' అని చెప్పారు. 'వరలక్ష్మి శరత్ కుమార్ పోషిస్తున్న పాత్ర సినిమాకే హైలెట్‌గా నిలుస్తుంది. అలాగే ఈ మూవీలో సూపర్ స్టార్ కృష్ణ మీద చేసిన స్పెషల్ సాంగ్ అందరికీ గుర్తుండిపోయేలా ఉంటుంది. ఈ సినిమాను భారీగా రూపొందిస్తున్నాం. యాక్షన్, హర్రర్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ మేళవించి ప్రేక్షకులకు ఓ కొత్త అనుభూతిని అందించేలా దర్శకుడు సంజీవ్ మేగోటి అత్యద్భుతంగా తెరకెక్కిస్తున్నారు' అని నిర్మాతలు సింగపూర్ బాలకృష్ణ, మల్లెల ప్రభాకర్ తెలిపారు.

# క్వాలిఫైయర్ 2 రద్దయితే బెంగళూరును ఢీ కొట్టే జట్టు ఇదే..!




తొలిఅడుగు: ఒకవైపు ముంబై ఇండియన్స్ గుజరాత్ టైటాన్స్‌ను ఓడించి ఉత్సాహంగా ఉంది. రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా వంటి ఆటగాళ్లతో ముంబై పటిష్టంగా కనిపిస్తోంది. మరోవైపు, పంజాబ్ కింగ్స్ క్వాలిఫైయర్ 1లో ఓడినప్పటికీ, లీగ్ దశలో అగ్రస్థానంలో నిలిచి పటిష్టమైన జట్టుగా నిరూపించుకుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు ఫైనల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును ఢీకొంటుంది. ఐపీఎల్ 2025 ప్లేఆఫ్స్ ఉత్కంఠ చివరి దశకు చేరుకుంది. ఇప్పటికే రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు క్వాలిఫైయర్ 1లో విజయం సాధించి నేరుగా ఫైనల్‌కు చేరుకోగా, గుజరాత్ టైటాన్స్‌పై ఎలిమినేటర్‌లో గెలిచిన ముంబై ఇండియన్స్ క్వాలిఫైయర్ 2లో పంజాబ్ కింగ్స్‌ను ఢీకొననుంది. ఈ మ్యాచ్ (క్వాలిఫైయర్ 2) అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జూన్ 1, 2025న జరగనుంది. ఈ కీలక మ్యాచ్‌కు వర్షం లేదా ఇతర అంతరాయాలు ఏర్పడితే ఎలాంటి నిబంధనలు వర్తిస్తాయి, రిజర్వ్ డే ఉందా లేదా అన్నది అభిమానుల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది. అవును, క్వాలిఫైయర్ 2, ఫైనల్ మ్యాచ్‌లకు రిజర్వ్ డే ఉంటుంది. ఐపీఎల్ నిబంధనల ప్రకారం, ప్లేఆఫ్స్ (క్వాలిఫైయర్ 1, ఎలిమినేటర్, క్వాలిఫైయర్ 2, ఫైనల్) మ్యాచ్‌లకు వర్షం లేదా ఇతర కారణాల వల్ల అంతరాయం ఏర్పడితే, నిర్దిష్ట నిబంధనలు వర్తిస్తాయి. క్వాలిఫైయర్ 1, ఎలిమినేటర్ మ్యాచ్‌లకు రిజర్వ్ డే ఉండదు. కానీ, క్వాలిఫైయర్ 2, ఫైనల్‌కు మాత్రం రిజర్వ్ డే ఉంటుంది. సాధ్యమైనంత వరకు మ్యాచ్ పూర్తి చేయడానికి ప్రయత్నం: ముందుగా షెడ్యూల్ చేసిన రోజునే మ్యాచ్‌ను పూర్తి చేయడానికి అంపైర్లు అన్ని విధాలా ప్రయత్నిస్తారు. ఇందుకోసం మ్యాచ్ ప్రారంభ సమయాన్ని ఆలస్యం చేయడం, ఓవర్లను కుదించడం వంటి చర్యలు తీసుకుంటారు. ఐపీఎల్ ప్లేఆఫ్ మ్యాచ్‌లకు సాధారణంగా 60 నిమిషాల అదనపు సమయం (వర్షం తర్వాత మ్యాచ్‌ను పూర్తి చేయడానికి) ఇస్తారు. అయితే, ఈ సంవత్సరం (2025) బీసీసీఐ ఈ సమయాన్ని 120 నిమిషాలకు పెంచింది. అంటే, వర్షం కారణంగా ఆలస్యం అయినప్పటికీ, మ్యాచ్‌ను పూర్తి చేయడానికి రెండు గంటల వరకు అదనపు సమయం ఉంటుంది. కనీసం 5 ఓవర్ల మ్యాచ్: ఒక మ్యాచ్ ఫలితం రావాలంటే కనీసం ఇరు జట్లు ఐదు ఓవర్ల చొప్పున ఆడాలి. ఈ ఐదు ఓవర్ల మ్యాచ్ కూడా సాధ్యం కాకపోతే, సూపర్ ఓవర్ ద్వారా విజేతను నిర్ణయించడానికి ప్రయత్నిస్తారు. సూపర్ ఓవర్: షెడ్యూల్ చేసిన రోజున ఐదు ఓవర్ల మ్యాచ్ కూడా సాధ్యపడకపోతే, సూపర్‌ఓవర్ ద్వారా విజేతను నిర్ణయించడానికి ప్రయత్నిస్తారు. సూపర్‌ఓవర్ రాత్రి 12:50గాపీ (xూ)లోపు ప్రారంభం కావాలి. రిజర్వ్ డేకి తరలింపు: షెడ్యూల్ చేసిన రోజున కనీసం 5 ఓవర్ల మ్యాచ్ లేదా సూపర్ ఓవర్ కూడా నిర్వహించడం సాధ్యపడకపోతే, మ్యాచ్‌ను రిజర్వ్ డే (మరుసటి రోజు)కి తరలిస్తారు. రిజర్వ్ డే నాడు, మ్యాచ్ ఆగిపోయిన చోట నుంచి తిరిగి ప్రారంభమవుతుంది.

## చివరి ఓవర్‌లో అదిరిపోయే స్కెచ్.. క్వాలిఫయిర్ 2కి ముంబై



తొలిఅడుగు: ఈ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ బౌలర్లు ద్యూ ప్రభావంతో బంతిని నియంత్రించడానికి ఇబ్బంది పడినప్పటికీ, బుమ్రా 1/27తో అద్భుతమైన బౌలింగ్ చేశాడు. హార్దిక్ పాండ్యా కూడా తన బౌలింగ్ మార్పులతో చురుగ్గా ఉన్నాడు. చివరి ఓవర్‌లో గ్లీసన్ గాయం అయినప్పటికీ, అశ్వినీ కుమార్‌ను తీసుకురావడం ఒక అద్భుతమైన వ్యూహం. ఐపీఎల్ 2025 ఎలిమినేటర్ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌పై ముంబై ఇండియన్స్ 20 పరుగుల తేడాతో అద్భుత విజయం సాధించి క్వాలిఫైయర్ 2కు చేరుకుంది. ఈ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ ప్రదర్శించిన సమష్టి ఆటతీరు, ముఖ్యంగా చివరి ఓవర్‌లో అమలు చేసిన వ్యూహం అందరినీ ఆశ్చర్యపరిచింది. గుజరాత్ టైటాన్స్ విజయం కోసం చివరి ఓవర్‌లో 24 పరుగులు చేయాల్సిన పరిస్థితుల్లో, ముంబై కెప్టెన్ హార్దిక్ పాండ్యా ఇద్దరు బౌలర్లను ఉపయోగించి ప్రత్యర్థిని కట్టడి చేశాడు. గుజరాత్ టైటాన్స్ ఛేదనలో చివరి ఓవర్ కీలకంగా మారింది. విజయానికి 24 పరుగులు కావాలి. ఈ సమయంలో ముంబై ఇండియన్స్ తరపున రిచర్డ్ గ్లీసన్ బౌలింగ్‌కు వచ్చాడు. అతను తన మొదటి మూడు బంతుల్లో 2 పరుగులు మాత్రమే ఇచ్చి, షారుఖ్ ఖాన్ వికెట్ తీసి మ్యాచ్‌ను పూర్తిగా ముంబై వైపు తిప్పాడు. అయితే, దురదృష్టవశాత్తు గ్లీసన్ ఆ ఓవర్‌ను పూర్తి చేయలేకపోయాడు. బౌలింగ్ వేస్తున్న సమయంలో అతనికి గాయం కావడంతో మైదానం వీడాల్సి వచ్చింది. దీంతో ఓవర్‌లో ఇంకా మూడు బంతులు మిగిలి ఉండగా, హార్దిక్ పాండ్యా అనూహ్య నిర్ణయం తీసుకున్నాడు. స్పిన్నర్ అశ్వినీ కుమార్‌కు మిగిలిన మూడు బంతులు వేయమని సూచించాడు. ఇది చాలా ధైర్యమైన నిర్ణయం, ఎందుకంటే చివరి ఓవర్లలో స్పిన్నర్లతో బౌలింగ్ చేయించడం చాలా అరుదుగా చూస్తుంటాం, ముఖ్యంగా తక్కువ మార్జిన్ ఉన్నప్పుడు. అయితే, అశ్వినీ కుమార్ కెప్టెన్ నమ్మకాన్ని నిలబెట్టాడు. అతను ఒత్తిడిని సమర్థవంతంగా ఎదుర్కొని, అద్భుతమైన లైన్ అండ్ లెంగ్త్‌తో బంతులు వేశాడు. మిగిలిన మూడు బంతుల్లో కేవలం 2 పరుగులు మాత్రమే ఇచ్చి, గుజరాత్ బ్యాటర్లను కట్టడి చేశాడు. రషీద్ ఖాన్ వికెట్ కూడా తీశాడు. ఈ వ్యూహాత్మక మార్పు, అశ్వినీ కుమార్ సమర్థవంతమైన బౌలింగ్‌తో ముంబై ఇండియన్స్ గుజరాత్ టైటాన్స్‌ను 208 పరుగులకే కట్టడి చేసి 20 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ బౌలర్లు ద్యూ ప్రభావంతో బంతిని నియంత్రించడానికి ఇబ్బంది పడినప్పటికీ, బుమ్రా 1/27తో అద్భుతమైన బౌలింగ్ చేశాడు. హార్దిక్ పాండ్యా కూడా తన బౌలింగ్ మార్పులతో చురుగ్గా ఉన్నాడు. చివరి ఓవర్‌లో గ్లీసన్ గాయం అయినప్పటికీ, అశ్వినీ కుమార్‌ను తీసుకురావడం ఒక అద్భుతమైన వ్యూహం. ఇది ఐపీఎల్ ప్లేఆఫ్ చరిత్రలో ఒక అరుదైన దృశ్యం అని చెప్పవచ్చు. ముంబై ఇండియన్స్ ఆటగాళ్లు, ముఖ్యంగా బౌలర్లు, ఒత్తిడిలోనూ తమ ప్రదర్శనను నిలబెట్టుకోవడం ద్వారా ఈ విజయం సాధించారు.

## ప్రిక్వార్టర్ ఫైనల్లో ఇగా, సబలెంక



తొలిఅడుగు: ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్ మహిళల సింగిల్స్ విభాగంలో టాప్ సీడ్ అరినా సబలెంక (బెలారస్), ఐదో సీడ్ ఇగా స్వియాటెక్ (పోలండ్) ప్రిక్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నారు. 8వ సీడ్ కిన్వెన్ జెంగ్ (చైనా), 19వ సీడ్ సంసొనొవా (రష్యా), 17వ సీడ్ డారియా కసట్కినా (ఆస్ట్రేలియా) తదితరులు నాలుగో రౌండ్‌లో ప్రవేశించారు. పురుషుల సింగిల్స్ పదో సీడ్ హెూల్గర్ రూనే (డెన్మార్క్), 8వ సీడ్ లొరెంజొ ముసెట్టి (ఇటలీ) మూడో రౌండ్‌లో విజయం సాధించి ముందంజ వేశారు. మరియానొ నవొన్ (అర్జెంటీనా)తో జరిగిన పోరులో ముసెట్టి 46, 64, 63, 62తో జయకేతనం ఎగుర వేశాడు. తొలి సెట్‌లో ఓడిన ముసెట్టి తర్వాత చెలరేగి ఆడాడు. వరుసగా మూడు సెట్లు గెలిచి మ్యాచ్‌ను దక్కించుకున్నాడు. రూనే మూడో రౌండ్‌లో చెమటోడ్చి విజయం సాధించాడు. ఫ్రాన్స్‌కు చెందిన క్వెన్‌టిన్‌తో జరిగిన ఐదు సెట్ల సమరంలో రూనే 46, 62, 57, 75, 62తో జయభేరి మోగించాడు. ఆరంభం నుంచే పోరు ఆసక్తికరంగా సాగింది. ఇద్దరు సర్వం ఒడ్డి పోరాడారు. దీంతో పోరు ఐదు సెట్ల వరకు వెళ్లింది. అయితే ఆఖరు వరకు నిలకడగా ఆడడంలో సఫలమైన రూనే మ్యాచ్‌ను గెలిచి ప్రిక్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నాడు. మహిళల సింగిల్స్‌లో టాప్ సీడ్ అరినా సబలెంక అలవోక విజయంతో నాలుగో రౌండ్‌లో ప్రవేశించింది. సెర్బియా క్రీడాకారిణి ఒల్గా డనిలొవిక్‌తో జరిగిన మూడో రౌండ్‌లో సబలెంక 62, 63తో విజయం సాధించింది. ప్రారంభం నుంచే దూకుడుగా ఆడిన సబలెంక ఏ దశలోనూ ప్రత్యర్థికి కోలుకునే అవకాశం ఇవ్వలేదు. వరుసగా రెండు సెట్లు గెలిచి ముందంజ వేసింది. మరో పోటీలో స్వియాటెక్ 62, 75తో క్రిస్టియన్ (రుమేనియా)ను ఓడించింది. తొలి సెట్‌లో సునాయాసంగా గెలిచిన స్వియాటెక్‌కు రెండో సెట్‌లో కాస్త ప్రతిఘటన ఎదురైంది. అయితే టైబ్రేకర్‌లో సెట్‌ను గెలిచిన స్వియాటెక్ నాలుగో రౌండ్‌కు దూసుకెళ్లింది. ఇతర పోటీల్లో జెంగ్ 63, 64తో విక్టోరియా మొబొకొ (కెనడా)పై, సంసొనొవా 62, 63తో దయానా(ఉక్రెయిన్)పై విజయం సాధించి ముందంజ వేశారు.

# సెమీస్‌లో సాచి



తొలిఅడుగు: భారత బ్యాడ్మింటన్ సింగిల్స్ స్టార్స్ వరుస టోర్నమెంట్లలో నిరాశపరుస్తుండగా.. డబుల్స్ స్టార్స్ సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి (సాచి జోడీ) విరామం తీసుకున్నా అదిరే ప్రదర్శన చేస్తున్నారు. సింగపూర్ ఓపెన్ సూపర్ 750 టోర్నమెంట్‌లో వరుసగా మూడో విజయం సాధించిన సాత్విక్, చిరాగ్ జోడీ పురుషుల డబుల్స్ సెమీఫైనల్లోకి ప్రవేశించింది. వరల్డ్ నం.1, రెండో సీడ్ ఫెరు, నుర్ ఇజుద్దీన్‌లపై వరుస గేముల్లో సూపర్ విక్టరీ సాధించారు. శుక్రవారం సింగపూర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన క్వార్టర్‌ఫైనల్లో 21-17, 21-15తో సాచి జోడీ మలేషియా స్టార్స్‌ను చిత్తు చేశారు. నేడు సెమీఫైనల్లో వరల్డ్ నం.3, మూడో సీడ్ అరోన్ చియా, ఊల్ వుక్ (మలేషియాలతో సాత్విక్, చిరాగ్ తలపడనున్నారు. విరామం తర్వాత బరిలోకి దిగినా.. సాత్విక్, చిరాగ్‌లు అదరగొట్టారు. వరల్డ్ నం.1 జోడీని 39 నిమిషాల్లోనే మట్టికరిపించారు. తొలి గేమ్ నువ్వా నేనా అన్నట్టు మొదలైనా.. విరామ సమయానికి సాత్విక్, చిరాగ్‌లు ముందంజ వేశారు. 7-7తో స్కోరు సమం కాగా.. 11-8తో మూడు పాయింట్ల ఆధిక్యం సాధించారు. విరామం తర్వాత మలేషియా షట్లర్లకు సాచి ఎటువంటి అవకాశం ఇవ్వలేదు. 16-15తో పాయింట్ల అంతరం తగ్గించే ప్రయత్నం చేసినా.. సాచి జోడీ వెనక్కి తగ్గలేదు. వరుస పాయింట్లతో 21-17తో తొలి గేమ్‌ను కైవసం చేసుకుంది. కీలక రెండో గేమ్‌లో సాత్విక్, చిరాగ్‌లు దుమ్మురేపారు. 6-6తో అటు ఇటుగా సాగిన మ్యాచ్‌ను ఏకపక్షం చేశారు. 11-7తో విరామ సమయానికి ఆధిక్యం సాధించిన సాత్విక్, చిరాగ్‌లు.. ద్వితీయార్థంలోనూ అదే దూకుడు కొనసాగించారు. 18-11తో గెలుపు లాంఛనం చేసుకున్న సాచి.. ఆఖర్లో కాస్త తగ్గినా 21-15తో రెండో గేమ్‌తో పాటు సెమీఫైనల్ బెర్త్ సొంతం చేసుకుంది. ఫిట్‌నెస్ సమస్యలతో వరుసగా టోర్నమెంట్లకు దూరమై ర్యాంకింగ్స్‌లో 27వ స్థానానికి పడిపోయిన సాత్విక్, చిరాగ్ జోడీ క్వార్టర్స్‌లో వరల్డ్ నం.1ను ఓడించి విలువైన ఆత్మవిశ్వాసం సాధించింది.